




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం, డిసెంబర్ 25, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-







2లో

## ఢిల్లీకి చేరుకున్న రాహుల్ జోడోయాత్ర

హర్యానా సరిహద్దుల్లో స్వాగతించిన నేతలు

యాత్రలో పాల్గొన్న సోనియా, ప్రియాంకలు

# కరోనా టెస్ట్ తప్పనిసరి



చైనా, జపాన్, దక్షిణకొరియా సహా ఐదు దేశాల ప్రయాణికులకు ఆర్టీపీసీఆర్ మస్ట్

- విమానాశ్రయాల్లో థర్మల్ స్క్రీనింగ్
- పాజిటివ్‌గా నిర్ధారణ అయితే క్వారంటైన్
- కేంద్ర మంత్రి మాండవీయ వెల్లడి
- ఆక్సిజన్ కొరత రాకుండా చూసుకోండి
- రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సూచన

న్యూఢిల్లీ/గాంధీనగర్, డిసెంబర్ 24: చైనాతో సహా పలు దేశాల్లో కరోనా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉన్న చైనా, జపాన్, దక్షిణకొరియా, సింగపూర్, థాయ్‌లాండ్ నుంచి వచ్చే ప్రయాణికులకు ఆర్టీ పీసీఆర్ పరీక్షను తప్పనిసరి చేసింది. ఈ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు ఎయిర్‌పోర్టుల వద్ద థర్మల్ స్క్రీనింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ శనివారం వెల్లడించారు. కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయినా లేదా జ్వరం లక్షణాలు ఉన్న వారిని క్వారంటైన్‌లో ఉంచనున్నట్లు చెప్పారు. గాంధీనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. పైన పేర్కొన్న దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు తమ ఆరోగ్య పరిస్థితిని తెలియజేసేందుకు ఎయిర్ సువిధ ఫామ్‌ను నింపడం తప్పనిసరి అని పేర్కొన్నారు.

### ఎయిర్‌పోర్టుల్లో ర్యాండమ్ పరీక్షలు

విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు శనివారం ఎయిర్‌పోర్టుల్లో అధికారులు ర్యాండమ్‌గా కొవిడ్ పరీక్షలు ప్రారంభించారు. విదేశాల నుంచి వచ్చే ప్రతి విమానంలో 2 శాతం మంది ప్రయాణికులకు కరోనా పరీక్షలు నిర్వహించాలని, ఆ ప్రయాణికులను సంబంధిత విమానయాన సంస్థలు ఎంపిక చేస్తాయని కేంద్రం పేర్కొన్న విషయం తెలిసిందే. కాగా, భారత్‌లో ప్రస్తుత కొవిడ్ పరిస్థితుల నేపథ్యంలో విమానాలపై ఆంక్షలు, లాక్‌డౌన్ విధింపు వంటి చర్యలు అవసరం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పలు దేశాల్లో కరోనా విజృంభణ నేపథ్యంలో ఏ అత్యవసర పరిస్థితినైనా

(మిగతా 2వ పేజీలో)



## సిరిసిల్లలో అధికార పార్టీ బిఆర్ఎస్‌కు షాక్

పార్టీకి రాజీనామా చేసిన వార్డు కౌన్సిలర్ పత్తిపాక పద్మ

అనేక అవమానాలు ఎదుర్కొన్నానని వీడియో సందేశం

2లో




# కేంద్రం విధానాల వల్లనే జీతాలు ఆలస్యం

కేంద్రం ఏకపక్షంగా 40 వేల కోట్లకు కోత.. నిధులు విడుదలలో కేంద్రం నిర్లక్ష్యం

విద్యాశాఖ ఖాళీలన్నింటినీ భర్తీ చేస్తాం..ఎస్టీయూ సమావేశంలో మంత్రి హరీష్



హైదరాబాద్,డిసెంబర్24 : రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హరీష్ రావు తెలిపారు. ఉద్యోగుల విషయంలో మాది ఫ్రెండ్లీ ప్రభుత్వమని అన్నారు.హైదరాబాద్ వనస్థలిపురంలో నిర్వహించిన ఎస్టీయు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రం వివక్షత కారణంగానే ఉపాధ్యాయులకు జీతాల చెల్లింపులో ఆలస్యం జరుగుతుందని మంత్రి వివరించారు. విద్యాశాఖలోని ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామని హరీష్ రావు పేర్కోన్నారు. ప్రమోషన్లు, బదిలీల విషయంలో సిఎం కెసిఆర్ సానుకూలంగా ఉన్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మొదటి సారి 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చామని, 11వ వేతన సవరణ ద్వారా 30 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించామని మంత్రి తెలిపారు. మన పక్కన ఉన్న ఎపి ప్రభుత్వం కంటే ఇది ఎక్కువ వేతనం అని అన్నారు. ఒకటో తారిఖు జీతం రాకపోవడానికి కరోనా ఎఫెక్ట్, కేంద్ర సహాయ నిరాకరణ వల్ల కొంత ఆర్థిక ఇబ్బందులే కారణమని, కావాలనే కేంద్ర ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని హరీష్ రావు స్పష్టం చేశారు. కేంద్రం ఏకపక్షంగా 40 వేల కోట్లకు కోత పెట్టిందని మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ఉపాధ్యాయుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తామని మంత్రి వెల్లడించారు. కేంద్రం నిధులు ఆపడం వల్లే టీచర్ల జీతాల చెల్లింపులో ఆలస్యం అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రమోషన్లు, బదిలీల విషయంలో కేసీఆర్ పాజిటివ్‌గా ఉన్నారు. ఆ సమస్యలను కూడా పరిష్కారిస్తామన్నారు. విద్యాశాఖలోని ఖాళీలన్నింటిని త్వరలోనే భర్తీ చేస్తాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో మొట్టమొదటి ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ. ఉపాధ్యాయుల హక్కుల కోసమే కాకుండా సమాజం కోసం, విద్యార్థుల కోసం పోరాటం చేసిన సంస్థ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం. ఈ సంఘం ఇంకా అద్భుతంగా ముందుకు వెళ్లాలి. ఉన్నత విద్యాబోధన కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. ఒకటో తేదీన జీతాలు వస్తుండే.. ఇప్పుడేమో పదో తారీఖుకు జీతాలు వస్తున్నాయని

(మిగతా 2వ పేజీలో)



2లో

## శ్రీకృష్ణ జన్మస్థానంపై పటిషన్

షాహీ ఈద్గాలో సర్వే చేయాలన్న స్థానిక కోర్టు





స్వామినారాయణ గురుకుల్ అమృత్ మహోత్సవంలో మోదీ

## భారతీయ గురుకుల విద్య ప్రపంచానికి ఆదర్శం

# కేంద్రం విధానాల వల్లనే జీతాలు ఆలస్యం

మీరు అనుకుంటున్నారని ఉపాధ్యాయులను ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. జీతాల గురించి మీకు కూడా ఆందోళన ఉంది. డబ్బులు ఉండి మీకు ఇవ్వకుండ ఉంటామా? కావాలని ఆపుతామా? మొదటి ఆరేడు ఏండ్లు ఎప్పుడు కూడా జీతాలు ఆగలేదు. ఏడాది కాలం నుంచి ఈ సమస్య వస్తుంది. ఇది మీకు కూడా తెలిసి ఉంటే మంచిది. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెడుతుంది. ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్నారు. అసెంబ్లీలో రెండున్నర లక్షల కోట్లకు బడ్జెట్ పాస్ అయింది. బడ్జెట్ పాసైన తర్వాత ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం రూ. 15 వేల కోట్లు ఎఫ్ఆర్బీఎం నిధులలో కోత పెట్టేసింది. బోరు బావుల వద్ద మీటర్లు పెట్టడం లేదని రూ. 12 వేల కోట్ల నిధులు రాష్ట్రానికి రాకుండా నిలిపివేశారు. 15వ ఆర్థిక సంఘం చెప్పిన రూ. 5 వేల కోట్లు కూడా ఇవ్వలేదు. మన రాష్ట్రానికి హక్కుగా, వాటాగా రావాల్సిన రూ. 40 వేల కోట్లను కేంద్రం నిలిపివేసింది. దీంతో కొంత ఇబ్బంది జరుగుతున్న మాట వాస్తవం. దేశంలో అతి ఎక్కువ వేతనాలు పొందుతున్న ఉద్యోగులు ఎవరంటే అది తెలంగాణ ఉపాధ్యాయులే. వీలైనంత త్వరగా జీతాల సమస్యను పరిష్కరిస్తాం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. గురువు లేనిదే విద్య లేదు. విద్య లేనిదే జ్ఞానం లేదు. జ్ఞానం లేకపోతే ఈ లోకంలో మనుగడ ఉండనే ఉండదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ దృష్టి సారించారు. ప్రతి మనిషి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత గురుకు క్రియాశీలక పాత్ర పోషిస్తారు. మార్కులు, ర్యాంకులే కాకుండా.. ఉన్నత విలువలు నేర్పించేలా విద్యా బోధన కొనసాగాల్సిన అవసరం ఉంది. మంచి విద్యతో పాటు విలువలు, బాధ్యత కలిగిన విద్యార్థులను సమాజానికి అందించాలి. మార్కులు, ర్యాంకులు కూడా ముఖ్యమే. అయినప్పటికీ విలువలతో కూడిన భావి భారత పౌరులను సమాజానికి అందించడం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. దీని కోసం మనందరం కృషి చేయాల్సిన అవసరం ఉంది అని మంత్రి పేర్కొన్నారు. కేంద్రం మోడల్ స్కూల్స్‌ను రద్దు చేసింది. అయినా మనం కొనసాగించాం అని హరీశ్‌రావు తెలిపారు. అంగన్‌వాడీల బ్జడెట్‌ను తగ్గించింది. కానీ మనం అంగన్‌వాడీల ప్రమాణాలను పెంచి బలోపేతం చేసుకుంటున్నాం. గురుకుల పాఠశాలలను 1201కి పెంచుకున్నాం. గురుకులాల బ్జడెట్ రూ. 3250 కోట్లు కేటాయించాం. విద్యాశాఖకు రూ. 25 వేల కోట్ల బ్జడెట్ కేటాయించాం. ప్రతి జిల్లాకు ఒక మెడికల్, నర్సింగ్, పారామెడికల్ కాలేజీలను అందుబాటులోకి తీసుకొచ్చాం. అటవీ శాఖలో కూడా యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. ఇది దేశంలోనే తొలి యూనివర్సిటీ. అక్కడ చదువుకున్న విద్యార్థులు జాతీయ స్థాయి ఉద్యోగాలను సంపాదిస్తున్నారు. గురుకులాల్లో పీజీ, లా, డిగ్రీ కాలేజీలను ప్రారంభించుకున్నాం. వ్యవసాయ, వెటర్నరీ శాఖల్లో కూడా కాలేజీల స్థాపన జరుగుతుంది. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ నేతలు కూనంనేని సాంబశివరావు, చాడ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో కిసాన్ ర్యాలీ

చండీగఢ్, డిసెంబర్ 24: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై దేశ రైతాంగం తమ పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేసింది. కనీస మద్దతు ధర తదితర హామీల అమలులో కేంద్రం చేసిన మోసంపై ఉద్యమ కార్యాచరణను సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేఎం) ప్రకటించింది. గణతంత్ర దినోత్సవం రోజు జనవరి 26న హర్యానాలోని జింద్ పట్టణంలో ఉత్తరాది రాష్ట్రాల రైతుల 'కిసాన్ మహాపంచాయత్' నిర్వహిస్తామని శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. అదేవిధంగా మార్చి నెలలో దేశ రాజధాని ఢిల్లీలో 'కిసాన్ ర్యాలీ' నిర్వహిస్తామని, జనవరి 26న తేదీ ప్రకటిస్తామని పేర్కొన్నది. ఈ మేరకు హర్యానాలోని కర్నాల్‌లో ఎస్కేఎం నేతల భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకొన్నారు. ఈ సమావేశానికి రాకేశ్ టికాయిత్, దర్శన్‌పాల్, జోగిందర్ సింగ్‌తో పాటు పలువురు రైతు నేతలు పాల్గొన్నారు. రిపబ్లిక్ డే రోజున జాతీయ జెండా ఎగురవేసి, అనంతరం ప్రభుత్వ కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకం కలిగించకుండా ట్రాకర్ల ర్యాలీలు నిర్వహించేందుకు సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకొన్నదని ఎస్కేఎం తన ప్రకటనలో పేర్కొన్నది.

## కరోనా టెస్ట్ తప్పనిసరి

ఎదుర్కొనేందుకు దవాఖానల్లో లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్, తగినస్థాయిలో సిలిండర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వెంటిలేటర్లు వంటి ప్రాణాధార వ్యవస్థల పనితీరును సరిచూసుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది. పీఎస్ఏ ఆక్సిజన్ జనరేటింగ్ ప్లాంట్లు పూర్తిస్థాయిలో పనిచేసేలా చూసుకోవాలని, వాటిని చెక్ చేసేందుకు రెగ్యులర్ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని పేర్కొన్నది. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని దవాఖానల్లో మౌలిక సదుపాయాల పనితీరు, నిర్వహణను సరిచూసుకోవడం ముఖ్యమని తెలిపింది.

### చైనాలో కరోనా కల్లోలం

చైనా రాజధాని బీజింగ్‌తో సహా పలు నగరాల్లో కొవిడ్ పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. కరోనా బారిన పడిన వారితో దవాఖానలు నిండిపోతున్నాయి. బెడ్‌లు దొరకని పరిస్థితి నెలకొన్నది. అంత్యక్రియల నిమిత్తం శ్మశానవాటికలకు మృతదేహాలు భారీ సంఖ్యలో వస్తున్నాయని అంతర్జాతీయ మీడియా నివేదికలు చెబుతున్నాయి. ఎన్ని దవాఖానలు తిరిగినా, కొవిడ్ బారిన పడిన తన బంధువుకు బెడ్ దొరకలేదని యావ్ రుయాన్ అనే వ్యక్తి వాపోయాడు. ఐసీయూలు నిండిపోవడంతో పాటు బెడ్లు లేకపోవడంతో.. రోగులు దవాఖాన కారిడార్లలోని బెంచీలపై, నేలపైనే పడుకొంటున్నారు.

## క్రీస్తు బోధనలు ఆచరణీయం

హైదరాబాద్, డిసెంబర్ 24 : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు రాష్ట్ర, దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, కరుణ, సహనం, ప్రేమ విలువలను ప్రపంచానికి చాటిన ఏసుక్రీస్తు బోధనలు విశ్వమానవ సహోదరత్వానికి దోహదం చేశాయని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒకవైపు శాస్త్ర, సాంకేతిక రంగాలు గొప్పగా పురోగమిస్తున్నా.. మరోవైపు మానవీయ విలువలు మృగ్యమైపోతున్న నేటికాలంలో క్రీస్తు బోధనలు ఆచరణీయమని అన్నారు. శత్రువునైనా క్షమించే గొప్ప గుణం, సాటి మనుషుల పట్ల ప్రేమ, కరుణ, సహనం అనే సద్గుణాల ఆచరణ అనివార్యమైనదని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరికీ లభించాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు.

# ఢిల్లీకి చేరుకున్న రాహుల్ జోడోయాత్ర

### హర్యానా సరిహద్దుల్లో స్వాగతించిన నేతలు
### యాత్రలో పాల్గొన్న సోనియా,ప్రియాంకలు







న్యూఢిల్లీ,డిసెంబర్24 :కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఢిల్లీలోకి ప్రవేశించింది. హర్యానాలోని బదర్‌పూర్ సరిహద్దు నుంచి ఢిల్లీలోకి ప్రవేశించింది. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ అనిల్ చౌదరి, పార్టీ కార్యకర్తలు రాహుల్ గాంధీకి బదర్ పూర్ సరిహద్దు వద్ద ఘన స్వాగతం పలికారు. రాహుల్ వెంట హర్యానా మాజీ సీఎం భూపిందర్ సింగ్, కుమారి సెల్జా, రణదీప్ సూర్జేవాలా కూడా ఉన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాదయాత్ర.. దేశరాజధాని ఢిల్లీలో ఉత్సాహంగా కొనసాగుతోంది. కార్యకర్తలు, నేతలు పెద్దఎత్తున రాహుల్‌తో కలసి నడిచారు.సోనియా, ప్రియాంక గాంధీ, రాబర్ట్ వాద్రా జోడోయాత్రలో పాల్గొన్నారు. ఢిల్లీ వీధుల్లో కిక్కిరిసిపోయే జన సందోహం మధ్య రాహుల్ పాదయాత్ర సాగింది. ఇక ఢిల్లీలోని ఎర్రకోట వరకు రాహుల్ యాత్ర సాగింది. పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ ప్రసంగించారు. కొంతమంది ద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నారని.. కానీ దేశంలోని సామాన్యులు ఇప్పుడు ప్రేమ గురించి మాట్లాడుతున్నారన్నారు. ప్రతి రాష్ట్రంలో లక్షలాది మంది యాత్రలో చేరారని చెప్పారు. మీ ద్వేషపూరిత బజార్‌లో ప్రేమ దుకాణం తెరవడానికే తాము ఇక్కడికి వచ్చామని ఆర్ఎస్ఎస్ ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఈ ఉదయం 11 గంటలకు దేశ రాజధానిలో ఆశ్రమ చౌక్ వద్ద రాహుల్ యాత్ర ముగిసింది. మధ్యాహ్నం ఒంటి గంటకు మళ్లీ ప్రారంభం అయ్యింది. మధుర రహదారి, ఇండియా గేట్, గుండా ప్రయాణించిన తర్వాత, ఎర్రకోట దగ్గర ఇవాల్టి యాత్ర ముగించారు.. రాహుల్ యాత్ర కారణంగా ఢిల్లీ పోలీసులు ట్రాఫిక్ ఏర్పడే అవకాశం ఉందని ప్రకటించారు. బదర్‌పూర్ నుండి ఎర్రకోట వరకు ట్రాఫిక్ భారీగా ఉండవచ్చని సూచించారు. రాహుల్ యాత్ర సమయంలో అటు వైపు ప్రయాణాలు పెట్టుకోవద్దని పోలీసులు ముందే సూచించారు. ఇక డిసెంబర్ 16 నాటికి రాహుల్ జోడో యాత్ర 100 రోజులు పూర్తి కానుంది. కొద్ది రోజుల విరామం తర్వాత మళ్లీ జనవరి 3న ఢిల్లీ నుండి ప్రారంభం కానుంది.

# భారతీయ గురుకుల విద్య ప్రపంచానికి ఆదర్శం

### స్వామినారాయణ
### గురుకుల్ అమృత్ మహోత్సవంలో మోడీ





న్యూఢిల్లీ,డిసెంబర్24 : భారత గురుకుల విద్యా సంప్రదాయం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. 2014 తర్వాత వైద్య కాలేజీల సంఖ్య 65శాతానికి పైగా పెరిగిందన్నారు. కొత్త జాతీయ విద్యావిధానం ద్వారా.. మెరుగైన విద్య అందుతుందని చెప్పారు. శ్రీ స్వామినారాయణ గురుకుల్ రాజ్ కోట్ సంస్థాన్ 75వ అమృత్ మహోత్సవంలో.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మోడీ ప్రసంగించారు. స్వామినారాయణ గురుకుల్ సంస్థ భవిష్యత్ మరింత ఉజ్వలంగా ఉండాలని ఆశిస్తున్నానన్నారు. ఇస్రో నుండి షార్క్ వరకు గురుకులాలకు చెందిన వారసత్వమే ఉందని ప్రధాని మోడీ అన్నారు. వీరు దేశం యొక్క ప్రతిభను శక్తివంతం చేశారన్నారు. పేద విద్యార్థులకు సహాయం చేస్తున్నందుకు గురుకులంపై మోడీ ప్రశంసలు కురిపించారు. పేద విద్యార్థుల విద్యను పూర్తి చేయడానికి గురుకులం రోజుకు ఒక రూపాయి వసూలు చేస్తుందని అన్నారు. దీనివల్ల పేద విద్యార్థులు చదువుకో గలుగుతున్నారని చెప్పారు. నలంద, తక్షశిల వంటి పురాతన విశ్వవిద్యాలయాల వారసత్వాన్ని మోడీ గుర్తుచేశారు. ప్రాచీన కాలం నాటి గురుకులాల వైభవం, మహిమ, వైభవానికి ఈ సంస్థలు ఉదాహరణలు అని అన్నారు. గార్గి, మైత్రేయి వంటి మహిళా సాధువులు చేసిన సేవలను కూడా ఆయన గుర్తు చేసుకుంటూ, 'లింగ సమానత్వం వంటి పదాలు పుట్టకపోయినప్పటికీ, గార్గి , మైత్రేయి వంటి మన సాధువులు శాస్త్రాలను అధ్యయనం చేసేవారని చెప్పారు.

# సిరిసిల్లలో అధికార పార్టీ బిఆర్ఎస్‌కు షాక్


### పార్టీకి రాజీనామా చేసిన వార్డు కౌన్సిలర్ పత్తిపాక పద్మ
### అనేక అవమానాలు ఎదుర్కొన్నానని వీడియో సందేశం




రాజన్నసిరిసిల్ల,డిసెంబర్24 :రాజన్న సిరిసిల్ల జిల్లాలో అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన 26 వార్డు జేఏసీలో చేరి పోరాటం కొనసాగించానని చెప్పారు. కేటీఆర్ పిలుపు మేరకు పార్టీలో చేరిన తాను పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశానని గుర్తు చేశారు. పార్టీ కోసం ఎంతో కష్టపడిన తనకు పార్టీ నుంచి సరైన ఆదరణ లభించలేదని వాపోయారు. కేటీఆర్ ను కలిసే అవకాశమేఇవ్వలేదు.. మా అమ్మ చనిపోయినా పరామర్శించడానికి కేటీఆర్ రాకుండా చేశారు.. అలాగే నా అన్న చనిపోయిన తర్వాత కూడా అదే పరిస్థితి.. చివరకు మా అత్త చనిపోయినా.. నా వద్దకు కేటీఆర్ రాకుండా అడ్డుకున్నారు.. అంతేకాదు నాకు క్యాన్సర్ సోకి రెండేళ్లు ఆస్పత్రి చుట్టూ చికిత్స చేసుకుంటున్నప్పుడు కూడా కేటీఆర్ నా వద్దకు వచ్చి పరామర్శించకుండా అడ్డుపడ్డారు. అయితే కేటీఆర్ సహకరించడంతో చికిత్స చేయించుకున్నానని.. అదే కృతజ్ఞతతో పార్టీ కోసం అందరికంటే ఎక్కువ కష్టపడ్డా.. అవన్నీ కేటీఆర్ దృష్టికి వెళ్లాయో లేదో తెలియదని అన్నారు. అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో నా తమ్ముడు పోటీకి దిగితే మానుకోమని మా సోదరుడికి చెప్పి.. పార్టీ అభ్యర్థి అయిన లక్ష్మినారాయణ గెలుపు కోసం పనిచేశానని చెప్పారు. పార్టీలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న తాను ప్రతిసారి పార్టీ కోసం సరే అని సర్దుకున్న కొద్దీ అవమానాలు జరుగుతూనే ఉన్నాయని చెప్పారు. నా కుటుంబ సభ్యులు చని పోయినా కూడా మంత్రి కేటీఆర్ పరామర్శిండానికి రాకుండా అడ్డుపడడమే కాదు.. తాను ఎన్నో సార్లు కేటీఆర్ కలవాలి అని ప్రయత్నించినా పార్టీ నాయకులు ఏనాడూ తనకు అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత పార్టీ వాళ్లే నన్ను అనుమానిస్తుం డడమే కాదు ఎన్నికల్లో ఎవరికి సపోర్ట్ చేస్తున్నానో అని నిఘా పెట్టి వేధించారని.. పార్టీ కోసం ఎంతో కష్టపడినప్పటికీ..కొందరి తీరుతో పార్టీకి రాజీనామా చేయాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తూ.. కౌన్సిలర్ పత్తిపాక పద్మ వీడియో సందేశం విడుదల చేశారు.

# శ్రీకృష్ణ జన్మస్థానంపై పటిషన్

### షాహీ ఈద్గాలో సర్వే చేయాలన్న స్థానిక కోర్టు



లక్నో,డిసెంబర్24 : ఉత్తరప్రదేశ్ లోని మధురలో ఉన్న షాహీ ఈద్గా మసీదును సర్వే చేయాలంటూ స్థానిక కోర్టు ఆదేశాలిచ్చింది. జనవరి 2 తర్వాత సర్వేను చేపట్టి.. జనవరి 20లోగా నివేదికను సమర్పించాలని నిర్దేశించింది. హిందూ సేన అనే సంస్థకు చెందిన విష్ణు గుప్తా వేసిన న్యాయ వ్యాజాన్ని విచారించిన కోర్టు ఈమేరకు ఆదేశాలు జారీ చేసింది. యూపీలోని వారణాసిలో ఉన్న జ్ఞానవాపి మసీదు సర్వేను నిర్వహించిన తరహాలోనే.. షాహీ ఈద్గా మసీదు సర్వేను కూడా చేయాలని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను జనవరి 20న నిర్వహిస్తామని తెలిపింది. మధురలో కత్రా కేశవ్ దేవ్ ఆలయం పక్కనే ఉన్న షాహీ ఈద్గా మసీదుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ గతంలో ఎన్నో హిందూ సంస్థలు కోర్టులో కేసులు వేశాయి. హిందూ సేన సంస్థ జాతీయ అధ్యక్షుడు విష్ణు గుప్తా వేసిన పిటిషన్ కూడా ఆ కోవలోకే వస్తుంది. శ్రీ కృష్ణ పరమాత్ముడు జన్మించిన ప్రదేశంలో షాహీ ఈద్గా మసీదును నిర్మించారని పిటిషనర్ విష్ణు గుప్తా ఆరోపించారు. మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ ఆదేశాల మేరకు 1669 1670 సంవత్సరాల మధ్యకాలంలో కత్రా కేశవ్ దేవ్ ఆలయ పరిసరాల్లోని 13.37 ఎకరాల స్థలంలో షాహీ ఈద్గా మసీదును కట్టారని పిటిషన్ లో పేర్కొన్నారు. ఈమేరకు అభియోగాలతో పిటిషనర్ విష్ణు గుప్తా తరపు న్యాయవాది శైలేశ్ దూబే ఈ ఏడాది డిసెంబరు 8న కోర్టులో వాదనలు వినిపించారు. శ్రీ కృష్ణ జన్మస్థాన్ సేవా సంఘ్, షాహీ ఈద్గా మసీదు కమిటీ మధ్య 1968 సంవత్సరంలో కుదిరిన ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆ అగ్రిమెంట్ అన్యాయమైందని పిటిషనర్ అభిప్రాయపడ్డారు. ఈ వాదనల నేపథ్యంలోనే మధురలోని ఓ కోర్టు తాజా ఆదేశాలను జారీ చేసింది.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**ఎనిమిది సంవత్సరాలుగా**
**తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి**

**కుర్మెడ్, గొల్లపల్లి గ్రామాలలో**
**రూ.40లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**" ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు"**
**కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే, రవీంద్రకుమార్**



చింతపల్లి డిసెంబర్ 24 వార్త మిర్రర్ : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమం భాగంగా చింతపల్లి మండలం కుర్మెడ్ గ్రామంలో రూ.20లక్షల,గొల్లపల్లి గ్రామంలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామాలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు, నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ.. ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లి చేసుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు.తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,



సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అంతేగాకుండా, గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని చైతన్యపర్చాలని కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి,ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్,స్థానిక సర్పంచ్ లు రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,దార్ల విశ్వనాథం,ఎంపీటీసీ కుంభం శ్వేత,ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేశ, కుర్మేడు పిఏసియస్ డైరెక్టర్ అండేకార్ అశోక్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నట్వ గిరిధర్,మాస భాస్కర్, ఎల్లంకి అశోక్,నాదిరి రమేష్,నాదిరి శ్రీశైలం,చాంద్ పాషా,కుంభం శ్రీశైలం,పూల యాదయ్య, చింతకుంట్ల విజయ్,కేశగోని రవీందర్,యం.డి ఖాలేద్,ముద్దం కృష్ణయ్య, కొండూరు శ్రీనివాస్,బాదేపల్లి పులిరాజు,నక్కనమోని పరమేష్,ఆలంపల్లి వెంకటయ్య,నల్ల శంకర్,కేతావత్ జగన్,ఈరటి శేఖర్,అరేకంటి మురళి,సిమర్ల శ్రీను యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



**"మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం కుర్మెడ్ గ్రామానికి విచ్చేసిన దేవరకొండ శాసన సభ్యులు, రమావత్ రవీంద్ర కుమార్ కి ఘనం స్వాగతం పలికిన కుర్మెడ్ గ్రామ ప్రజలు**

## ప్రజానాట్యమండలి
## పూర్వ కళాకారుల సమ్మేళనం జయప్రదం చేయండి

**ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి జంగిలి రాజశేఖర్**



ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 24 : ప్రజల కోసమే అనుదినము తపించే ప్రజానాట్యమండలి కళాకారులు రంగారెడ్డి జిల్లాలో జరిగే పూర్వ కళాకారుల సమ్మేళనానికి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని, ప్రజానాట్యమండలి ఆహ్వానం పలుకుతుంది. కాళ్ళకు గజ్జగట్టి డప్పు సంకన వేసి గొంగడి భుజాన వేసి పల్లె పల్లెలు తిరిగి ప్రజల గోసను చూసి ప్రతి గుడిసె గుడిసెలో వెలుగుల బాటలు వేయడం కోసం పాటలు పాడి ఆటలు ఆడి వీధి నాటకోత్సవాలలో ప్రజల నిజ జీవితాలను నాటకాలుగా ప్రదర్శించి ప్రజలను చైతన్యం పరిచారు. దొరలు భూస్వాముల ఆగడాలను పేత్తందార్ల తీరును అనచడానికి ఎర్ర జెండా పాటలై ఎద గుండెల సప్పుడై ప్రజా కలలకు వారదులైనప్రజానాట్యమండలి ప్రజా కళాకారులు వాళ్ళను కలుసుకొని వాళ్ళను సత్కరించి వాళ్ళ అనుభవాలను పంచుకోవడం కోసం పూర్వకళాకారుల సమ్మేళనం 26 వ తేదీన సోమవారం రోజున ఇబ్రహీంపట్నం వైష్ణవి ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి పూర్వకళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని వాళ్ళ అనుభవాలను వాళ్ల సహకారాలను నవ యువ కళాకారులకు నూతన ఉత్తేజాన్ని అందిస్తారని ఆశిస్తున్నామని జంగిలి రాజశేఖర్ తెలిపారు.

# కంకర రోడ్డుతో మాల్ ప్రజల అవస్థలు

**మాల్ మర్రిగూడ రహదారిపై గ్రామస్తుల ధర్నా**



ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 24 :అడుగు తీసి అడుగు వేద్దామంటే కంకరరాళ్లు ఎక్కడ గుచ్చుకుంటాయోననే భయం చీకటి పడితే రోడ్డు పై వెళుతున్న వాహనాలు అదుపుతప్పు తాయన్నఆందోళన... వాహనాలు వెళ్తుంటే అంతెత్తు లేస్తున్న దుమ్ము ఊపిరాడకుండా చేస్తోంది. దీంతో గత 8 నెలలుగా మాల్ నుండి మర్రిగూడ వైపు వెళ్లే రహదారిపై నడిచే వాహనదారులకు నిత్యం నరకం కనిపిస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గిరి గాలయ్య ఆధ్వర్యంలో మాల్ ప్రజలు శనివారం రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గాలయ్య మాట్లాడుతూ ప్రయాణికుల అష్టకష్టాలు అంతా అంతా కాదని రోడ్డు పనులు అస్తవ్యస్తంగా నత్త నడకన కొనసాగుతున్నాయని ఆరోపిస్తున్నారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగానే దర్శనమిస్తోందని పనులు ప్రారంభించి రహదారి కంకరతో గుంతలమయంగా మారడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడంలేదన్నారు. మాల్ నుండి తిరుగండ్లపల్లి, ఎరుగండ్లపల్లి, తమ్మడపల్లి, కొండూరు,మర్రిగూడ, భీమనపల్లి, లెంకలపల్లి, చండూరు, నాంపల్లి,గుర్రంపోడ్ మండలాలను కలుపుతూ నల్గొండ ప్రధాన రహదారికి కలుపుతూ నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. మాల్ మూడు జిల్లాల సరిహద్దు కావడంతో సరుకుల రవాణా, వివిధ రకాల వ్యాపారాలు పాఠశాల, కాలేజీలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు ప్రతినిత్యం ప్రయాణిస్తుంటారని ఆయన అన్నారు. ఓవర్‌లోడ్‌తో ట్రిప్పర్లు భారీ వాహనాలు అతివేగంగా ప్రయాణించడం వల్ల రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. ఈ రోడ్డు పునరుద్ధరించే గుత్తేదారు రోడ్డుపై కంకర పోసి వదిలేయడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలను తప్పించే క్రమంలో ప్రమాదాల బారినపడుతున్నారని, ఇటీవల బైక్ అదుపుతప్పి ఒక వ్యక్తి మరణించగా మరో కారు బోల్తా పడడం జరిగింది. ద్విచక్ర వాహనాలు తరచూ ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో మాల్ గ్రామస్తులు శనివారం రోడ్డుపై బైఠాయించి నినాదాలతో ధర్నా నిర్వహించడం జరిగింది. వెంటనే రోడ్డును పునరుద్ధరించకపోతే తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని గుత్తేదారుకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాగు కృష్ణ, పల్లపు వెంకటయ్య, ప్రశాంత్ రెడ్డి, వనం శివ, ఇంటి రాఘవేందర్, పల్లపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## మిత్రుని పార్థ దేహానికి
## నివాళులర్పించిన సర్పంచ్ సికీలా మెట్ల శ్రీహరి

యాదాద్రి వార్త మిర్రర్ : రియల్ ఎస్టేట్ రంగంలో ఎన్నో సంవత్సరాలుగా మంచి పేరు సంపాదించిన ప్రతాపనేని వెంకట మురళీకృష్ణ (మురళి) అకాల మృతి చెందడంతో సంస్థాన్ నారాయణపూర్ సర్పంచ్ సికిల మెట్ల శ్రీహరి తన మిత్ర బృందంతో మురళి పార్థ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని ఓదార్చారు ఈ కార్యక్రమంలో గుండగోని మధు గణేష్ సాగర్ జిశాన్ అలీ మణిదీప్ అక్కనపెల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# దేవరకొండ డివిజన్ డాన్సర్స్, మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్.వి.టికు సత్కారం

దేవరకొండ డిసెంబర్ 24 వార్త మిర్రర్ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేసిన సేవలకు గుర్తింపుగా జాతీయ అవార్డు రావడం దానికి రోజుకు ఒక అసోసియేషన్ వారు సత్కరించుకోవడం, జరుగుతూనే ఉన్నది ఈ క్రమంలో ఈరోజు దేవరకొండ డివిజన్ డాన్సర్, మాస్టర్స్ అసోసియేషన్ వారు కూడా ఘనంగా సత్కరించి.అనంతరం వారు మాట్లాడుతూ, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న సేవలు క్రీడాకారులను, కళాకారులను, ప్రోత్సహిస్తూ ముఖ్యంగా కరోనా టైంలో చేసిన సేవలు మరువలేనివని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ లో మేమందరం కూడా సభ్యులుగా ఉండడం మాకు చాలా గర్వకారంగా ఉందని ,ముందు ముందు అవుట్డోర్ స్టేడియం లో క్రికెట్ గ్రౌండ్ నిర్మానించుకోవడం,ఇండోర్ స్టేడియం ఏర్పరచుకోవడం, ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తామని దానికి అధ్యక్షుడు ఎన్.వి.టి అన్నకు ఎప్పుడు తోడుగా ఉంటామని ఈ సందర్భంగా వారు అన్నారు.. అధ్యక్షుడు ఎన్విటి మాట్లాడుతూ ఈ అవార్డు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ లో ఉన్న ప్రతి ఒక్క మెంబర్ కి చెందుతుందని మేము ఇన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తోడుపడిన దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు ప్రజాప్రతినిధులకు అధికారులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ క్రీడాకారులకు కళాకారులకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు ముందుంటుందని, ఈ సందర్భంగా వారు అన్నారు..ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ క్రాంతి, సింగర్ నల్ల నరసింహ, దేవరకొండ డివిజన్ డాన్సర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రధాన




కార్యదర్శి, రాక్ స్టార్ రమేష్, కొండల్, నర్సింగ్ , డైరెక్టర్ వాసు, కరాటే మాస్టర్ చైతన్య, ప్రేమ్, డాన్స్ మాస్టర్ జగన్ , వేణు , అనుష , మాధురి , త్రిష, లక్ష్మి ,భవాని, సిద్దు, క్రీడాకారులు కళాకారులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు...



## నాదర్గుల్ లో నూతన స్వీట్ హౌస్
## తులసి ఆగ్రా మిఠాయిను ప్రారంభించిన అందెల

రంగారెడ్డి రూరల్... వార్తమిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లో నూతన స్వీట్ హౌస్ తులసి ఆగ్రా మిఠాయి ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు స్థానిక కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ గూడెపు ఇంద్రసేన తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ రవి గౌడ్ రవికాంత్ గౌడ్ బుర్ర కొండల్ గౌడ్ హరేందర్ రెడ్డి జే కొండల్ యాదవ్ జే నర్సింగ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ హైస్కూల్ హస్తినాపురంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ లోని నారాయణ హై స్కూల్లో రైతు దినోత్సవ వేడుకలు క్రిస్మస్ వేడుకలు విద్యార్థులు నిర్వహించారు ఈ సందర్భంగా నారాయణ స్కూల్ ఏజీఎం హేమాంబర్ ఆర్ఐ రవిప్రసాద్ విద్యార్థులకు రైతు యొక్క విలువను రైతు ప్రాముఖ్యతను రైతు దేశానికి వెన్నుముక లాంటివాడని రైతు శ్రమించి పంట పండించి కనీస సదుపాయాలు సమకూర్చే దేవుడని రైతే లేకుంటే మానవాళి కి మనుగడే లేదని అన్నారు అనంతరం విద్యార్థులు స్కూల్ గ్రౌండ్ లో పొలాన్ని తయారుచేసి రైతు వేషధారణలో హలాన్ని చేతబట్టి సాగు రీ తులను వివరించారు



అనంతరం ఆనందోత్సవాలతో మధ్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు బాలికలు ఏంజెల్ మరియు బాలురు శాంతా క్లాజ్ వేషధారణలో చాక్లెట్లు మిఠాయిలు కేకులు పంచుకొని సందడి చేశారు ఈ కార్యక్రమంలో డి ఎన్ జోన్ నారాయణ స్కూల్ కోఆర్డినేటర్ గాయత్రి స్వప్న ప్రిన్సిపల్ లక్ష్మీ శారద వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి కృష్ణకుమారి ఏవో రాజేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు కలసి విద్యార్థుల తల్లిదండ్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు




## రెడ్డి బిజినెస్ అసోసియేషన్ 2022 లో
## ముఖ్య అతిథిగా పాల్గొన్న తీగల అనిత హరినాథ్‌రెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : హై టెక్ సిటీ లోని నోవోటెల్ హెూటల్ లో రెడ్డి బిజినెస్ అసోసియేషన్ 2022 లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా పారిశ్రామిక వేత్తలు ఎక్కువగా అవకాశాలు ఉండాలని కోరారు.తెలంగణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో మహిళలకు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి పెద్దపీట వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు రంగాల్లో ఉన్నటువంటి పారిశ్రామిక వేత్తలు పాల్గోన్నారు

# బిఆర్ఎస్ పార్టీ రైతులకు వరగపెట్టిందేమి లేదు

## జాతీయ కిసాన్ మోర్చా
## కార్యవర్గ సభ్యులు బసవ పాపయ్య గౌడ్



ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 24 : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్ లో బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జక్కా రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించినటువంటి పత్రిక సమావేశంలో ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బసవ పాపయ్య గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జక్క రవీందర్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం బిజెపి పై విమర్శలు చేస్తూ ప్రజలను తప్పు త్రోవ పడుతున్నారని నేడు తెలంగాణ రాష్ట్రం రావణ కాష్టం లాగా మారిందని, అబద్దాలు చెప్పడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నెంబర్ వన్ స్థానంలో ఉన్నారని, తన బిడ్డ కవిత లిక్కర్ కేసును దారి మళ్లించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఇలాంటి పనికిమాలిన ధర్నాలు చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే మార్కెట్ కమిటీ చైర్మన్ ను ఇంతవరకు ఎందుకు నియమించలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ఏవి కూడా పేదలకు ఉపయోగపడే విధంగా లేవని కేవలం అగ్రవర్ణాలకు పెట్టుబడిదారులకు మాత్రమే మేలు చేస్తున్నాయని బిఆర్ఎస్ పార్టీ అంటేనే బార్ అండ్ రెస్టారెంట్ అని తమకు తగ్గట్టుగానే పేరు మార్చుకున్నారని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. రైతుబంధు పేరుతో భూస్వాములకు దొరలకు దోచిపెడుతూ రైతులకు ఉపయోగపడే ఫసల్ బీమా పథకంను ఎక్కడ కేంద్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందో అని రాష్ట్ర వాటా చెల్లించలేదని విమర్శించారు. రైతులకు ఉచితంగా ఎరువులు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చిన కెసిఆర్ ఇప్పటివరకు ఎన్ని బస్తాల ఎరువులు పంపిణీ చేశారు. రైతులకు ఉచిత కరెంటు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్ కరెంటు బకాయిలు విద్యుత్ సంస్థలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి గొప్పలు చెప్పుకోవడం అలవాటైపోయిందని జక్క రవీందర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వానికి విరుద్ధంగా రైతు కల్లాల విషయంలో చేసిన ధర్నా అర్థంపర్థం లేనిదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల భాస్కర్, నాయిని సత్యనారాయణ వనపర్తి జిల్లా ఇంచార్జ్ బోసుపల్లి ప్రతాప్,ఇబ్రహీంపట్నం బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు బూడిద నర్సింహ్మారెడ్డి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఎన్ను యాదగిరి రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ టీచర్స్ యూనియన్
## తెలంగాణ స్టేట్ వజ్రోత్సవంలో పాల్గొన్న మంత్రులు

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : వనస్థలిపురం ఎంఈ రెడ్డి గార్డెన్ లో జరిగిన స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ వజ్రోత్సవ సంబురాలు నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణలో ఆర్థిక వైద్య శాఖ మంత్రి హరీష్ రావు తో కలిసి హాజరైన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో వజ్రోధ్యమ ప్రత్యేక సంచిక గీతాల ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో మూసి రివర్ బోర్డు ఫ్రంట్ చైర్మన్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సీపీఐ రాష్ట్ర నాయకులు కూనంనేని సాంభశివరావు చాడ వెంకట్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు






## అధైర్య పడొద్దు వైద్యం
## చేపిస్తా నని భరోసా మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ : సంస్థాన్ నారాయణపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చిలువేరు వెంకులు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లతో మాట్లాడి అధర్య పడొద్దు మెరుగైన వైద్యం చేపిస్తానని భరోసా కల్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ ఈ కార్యక్రమంలో సంస్థాన్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## పరామర్శ

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 24 : కోరుట్ల పట్టణంలోని ఏకీన్పూర్ కు చెందిన ప్రధానోపాధ్యాయులు అంబటి వెంకట్రాజం సతీమణి అంబటి ధరణిజ ఇటీవలే గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ప్రధానకార్యదర్శి బన్నరాజేశం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మ్యాదరి లక్ష్మణ్ అంబటి రవి జాగిలం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



## బాధిత దుకాణ యజమానులను పర్మశించిన ఎమెల్యే

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 24 : మెట్ పల్లి నగరం నడి బొడ్డున బుధవారం రాత్రి 10 దుకాణ సముదాయాలలో వరుస దొంగతనాలు జరిగిన విషయం తెలిసిందే.కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మెట్ పల్లి పట్టణంలో శనివారం రోజున దుకాణ సముదాయ యజమానులను పరామర్శించి ఓదార్చడం జరిగింది. దొంగతనాలకు పాల్పడిన వారిని తప్పనిసరిగా పట్టుకొని వారి వద్ద నుండి దొంగలించిన సామాన్లు, డబ్బులను, రికవరీ చేసి యజమానులకు అందేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారుసాయిరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ బర్ మార్గం గంగాధర్, పూదరి సుధాకర్, ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షుడు దశరథం రెడ్డి,జెడి సుమన్,సల్మాన్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## బాధిత దుకాణ యజమానులను పర్మశించిన ఎమెల్యే

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 24 : మెట్ పల్లి నగరం నడి బొడ్డున బుధవారం రాత్రి 10 దుకాణ సముదాయాలలో వరుస దొంగతనాలు జరిగిన విషయం తెలిసిందే.కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మెట్ పల్లి పట్టణంలో శనివారం రోజున దుకాణ సముదాయ యజమానులను పరామర్శించి ఓదార్చడం జరిగింది. దొంగతనాలకు పాల్పడిన వారిని తప్పనిసరిగా పట్టుకొని వారి వద్ద నుండి దొంగలించిన సామాన్లు, డబ్బులను, రికవరీ చేసి యజమానులకు అందేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారుసాయిరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ బర్ మార్గం గంగాధర్, పూదరి సుధాకర్, ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షుడు దశరథం రెడ్డి,జెడి సుమన్,సల్మాన్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం



వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 24 : జగిత్యాల జిల్లా కథలపూర్ మండలం అంబారిపేట్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ చెన్నమనేని వికాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్కా, మత్తు పానీయాల నుండి పిల్లలు, యువత దూరంగా ఉండాలంటే వ్యాయామంతో పాటుగా ఆటలకు సమయం కేటాయించాలని, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటుగా ఉదయం విద్యార్థులకు పాలు, అల్పాహారం. ప్రభుత్వాలు అందిస్తే విద్యార్థులు చదువుపై ఆసక్తి చూపుతారని అన్నారు. ఈ మెగా వైద్యశిబిరంలో 651 మందికి ఓపిచూడగా సాధారణ జబ్బులు, రక్త పరీక్షలు,మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష (మమ్మోగ్రాఫి ) గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన పరీక్షలు, ఎక్సరే పరీక్షలు ఉచితంగా నిర్వహించి 421 మందికి పలు రకాల వైద్య పరీక్షలు ఆరోగ్య రథం ద్వారా అందించడం జరిగింది. తదుపరి వైద్య పరీక్షల కోసం 53 మందిని ప్రతిమ ఆసుపత్రి కీ రిఫర్ చేయడం జరిగింది అని తెలిపారు.అనంతరం డాక్టర్ చెన్నమనేని వికాస్ గ్రామంలోని మహిళలకు, యువతులకు ఉచిత సానిటరీ పాడ్స్ మూడు నెలలకు సరిపడ అందజేశారు. ఈ వైద్య శిబిరంలో అంబారిపేట గ్రామ సర్పంచ్ గోపు శ్రీనివాస్ ,ఉప సర్పంచ్ కుత్తాల రాజి రెడ్డి,ఎం పి టి సి వేముల గంగరాజం, మాజీ ఎం.పి.టి.సి శ్రీరాముల ప్రకాష్, మాజీ సర్పంచ్ చిటీ విద్యాసాగర్, తుర్తి సర్పంచ్ శేకర్ కలికోట సర్పంచ్ సరోజ సీతారాం మరియు ఎంపిటిసి దేవేంద్ర గంగారెడ్డి, చింతకుంట సర్పంచ్ మల్లేశం, మహిళ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు, ప్రతిమ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వేంకటేశ్వర స్వామి ఆలయ పూజారి మోతిలాల్ బావోజీ పాదయాత్రలో కేతావత్ భీల్యా నాయక్

దేవరకొండ డిసెంబర్ 24 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండల పరిధిలో యల్మల మంద గ్రామానికి చెందిన జటవత్ మోతిలాల్ నాయక్ గతంలో యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామీ ఆలయం పూర్తి అయిన తర్వాత యాదిగిరి గుట్ట నుండి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు పాదయాత్ర చేస్తానని మొక్కుకున్నారు.తన మొక్కు ను తీర్చుకొవడం కోసం యాదాద్రి నుంచి మొదలు పెట్టిన పాదయాత్ర లో శనివారం నాడు బావొజీల పిలుపు మేరకు దేవరకొండ కాంగ్రెస్ నాయకులు కేతావత్ భీల్యా నాయక్ నాగార్జున సాగర్ లో వారిని కలుసుకొని పూలమాల శాలువాతో సత్కరించి పాదయాత్ర లో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లాలోని వివిధ తండాల బావోజిలు ,హరి నాయక్,బిక్షు నాయక్, జైపాల్ నాయక్, నాగార్జున,బీల్యా నాయక్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ మొబైల్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు గా ముసిని సత్యం

### మొబైల్ షాప్స్, టెక్నీషియన్స్‌ల సమస్యలపై పోరాడుతా: ముసిని సత్యం



దేవరకొండ టౌన్ డిసెంబర్ 24 వార్త మిర్రర్ : శనివారం రోజు దేవరకొండ పట్టణంలో వివేకానంద మొబైల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికల్లో మొబైల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ముసిని సత్యం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ముసిని సత్యం మాట్లాడుతూ.. మొబైల్ షాప్ ల, మొబైల్ రిపేర్ టెక్నీషియన్ ల సమస్యలపై శాయ శక్తుల కృషి చేస్తానని అలాగే మొబైల్స్ అసోసియేషన్ ను అన్ని కార్యకలాపాలలో అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. నా అధ్యక్ష పదవికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.. ఎన్నికల్లో అధ్యక్ష పదవి కోసం ముగ్గురు అభ్యర్థులు.. గోసుల వెంకట్ , నీల సుమన్ , ముసిని సత్యం తలపడ్డారు. మొబైల్ షాప్ ఓనర్స్ ,టెక్నీషియన్స్ దాదాపు 50 మంది దాకా ఈ ఎన్నికల్లో పాల్గొని నూతన కార్యవర్గం సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ముసిని సత్యం ప్రధాన కార్యదర్శిగా గుర్రం రామకృష్ణ కోశాధికారిగా నీలా సుమన్ ఉపాధ్యక్షులుగా గోసుల వెంకట్ , గోశిక నాగరాజు లను, గౌరవ అధ్యక్షులుగా సముద్రాల శ్రీనివాస్, విడియాల రవికుమార్ లు గౌరవ సలహాదారులుగా ముసిని అంజిబాబు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండలోని అన్ని మొబైల్ షాప్స్ ఓనర్స్ మరియు మొబైల్ టెక్నీషియన్స్ అందరూ పాల్గొన్నారు.



## స్వీట్ షాప్ ను ప్రారంభించిన సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు శ్రీను నాయక్

దేవరకొండ డిసెంబర్ 24 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం మర్రిచెట్టు తండ సర్పంచ్,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు శ్రీను నాయక్ అభిమానులు సంగారెడ్డి జిల్లాలో హాకింపెట్ నందు రాజస్థాన్ వారి శ్రీ బాలాజీ శివరాజ్ స్వీట్ షాప్ ను ప్రారంభించిన యువ సర్పంచ్ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు శ్రీను నాయక్..అనంతరం వారికి ఘన స్వాగతం పలికి రాజస్థాన్ రూమాలు తో సన్మానించారు..వారి వెంట చందంపేట్ బీఆర్ ఏస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు మీసేవ రమేష్ ,కేస నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## గడ్డిఅన్నారం ఎక్స్ కౌన్సిలర్ బద్దుల వెంకటేష్ యాదవ్‌కు జన్మదిన శభాకాంక్షలు తెలిపిన జిన్నారం విఠల్‌రెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : గడ్డిఅన్నారం ఎక్స్ కౌన్సిలర్ మా ఆత్మీయ సోదరుడు బద్దుల వెంకటేష్ యాదవ్ జన్మ దినం సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి జన్మదిన శభాకాంక్షలు తెలిపిన చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఏనుగు సుదీర్ రెడ్డి తులసీదాస్ పవన్ పోచి రెడ్డి తిరుమల్ రెడ్డి శ్రీశైలం యాదవ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్పస్వామి ఆశీస్సులు పొందిన చిలుక మధుసూదన్ రెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : అనాజ్ పూర్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మణికంఠ సన్నిధానం అయ్యప్ప స్వాములునిర్వహించిన ఇరుముడి పూజకు హాజరై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి శ్రీశ్రీశ్రీ హరిహారపుత్ర అయ్యప్పస్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, స్వామి వారి భక్తులు గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

## దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణలో జరుగుచున్నాయి.

## పల్లెప్రగతితో గ్రామాలు గుణాత్మక మైన మార్పు

## ఎనిమిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి

## కుర్మేడ్, గొల్లపల్లి గ్రామాలలో రూ.40లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





చింతపల్లి, వార్త మిర్రర్ డిసెంబర్ 24 : "మనఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" అనే కార్యక్రమం భాగంగా కుర్మేడ్, గొల్లపల్లి గ్రామాలలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీంద్ర కుమార్. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ గారు అన్నారు.శనివారం మనఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో రూ.20లక్షలు,గొల్లపల్లి గ్రామంలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు, నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లి చేసుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు.తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అంతేగాకుండా, గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని తెలిపి చైతన్యపర్చాలని కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి,ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్,స్థానిక సర్పంచ్ లు రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,దార్ల విశ్వనాథం,ఎంపీటీసీ కుంభం శ్వేత,ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేశ, కుర్మేడు పిఏసియస్ డైరెక్టర్ అండేకార్ అశోక్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నట్వ గిరిధర్,మాస భాస్కర్, ఎల్లంకి అశోక్,నాదిరి రమేష్,నాదిరి శ్రీశైలం,చాంద్ పాషా,కుంభం శ్రీశైలం,పూల యాదయ్య, చింతకుంట్ల విజయ్,కేశగోని రవీందర్,యం.డి ఖాలేద్,ముద్దం కృష్ణయ్య, కొండూరు శ్రీనివాస్,బాదేపల్లి పులిరాజు,నక్కనమోని పరమేష్, మాజీ సర్పంచ్ ఆలంపల్లి వెంకటయ్య,నల్ల శంకర్,కేతావత్ జగన్,ఈరటి శేఖర్,అరేకంటి మురళి,సిమర్ల శ్రీను యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండ : విద్యాశాఖమంత్రి సబితా



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మహేశ్వర నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 9 వ డివిజన్ నంది హిల్స్ లో నివాసం ఉండే రంగా రావు దగ్గర పని చేసే కృష్ణ అనారోగ్యం పాలు కావడం జరిగింది. దీనిని రోడ్ నెంబర్ 13 లో నివసించే బాల్కొటి రంగారావు ద్వారా 9 వ డివిజన్ ఇంచార్జ్ రామిడి నర్సిరెడ్డి ని సంప్రదించగా అదే విషయం మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి కృష్ణ కి 40,000 రూపాయల సీ ఎం ఆర్ ఎఫ్ చెక్ ను ఈ రోజు జిల్లెలగూడ ఏమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ఈ రోజు ఇవ్వడం జరిగింది మంత్రి చేతుల మీదుగా మంజూరైన రూ. 40000 వేల ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కును కృష్ణ కుటుంబ సభ్యులు కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోమేయర్ దుర్గ దీపలాల్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కామేష్ రెడ్డి 9 వ డివిజన్ ఇంచార్జ్ రామిడి నర్సిరెడ్డి ఎస్ టి సెల్ అధ్యక్షుడు హాము నాయక్ న్యూ నందిహిల్స్ ఫేస్ 1 ప్రెసిడెంట్ చల్ల సురేందర్ రెడ్డీ ముఖ్య సలహాదారు తన్నీరు రంగా రావు నేనావత్ రవీందర్ నాయక్ బాల్కొటి పాల్గొన్నారు చెక్ అందుకున్న కుటుంబ సభ్యులు మంత్రి సబిత ఇంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు

# నియోజక ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## తెలంగాణలో క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మంచి రెడ్డి రెడ్డి కిషన్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 24 : ఏసుక్రీస్తు పుట్టిన రోజు డిసెంబర్ 25వ తేదీన ప్రపంచమంతా అత్యంత ఘనంగా జరుపుకునే క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అందరినీ ప్రేమించాలి, శాంతి మార్గంలో నడవాలి, సేవాభావంతో మెలగాలి అన్న క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమన్నారు. క్రీస్తు బాటలో నడిస్తే ఈ ప్రపంచంలో మోసాలు, పాపాలు ఉండవని, యుద్ధాలకు ఆస్కారం లేదని అన్నారు. అన్ని మతాల సారం మానవత్వమే, అన్ని మతాలకు దేవుడు ఒక్కడే అన్న ఏసుక్రీస్తు ప్రభోదం మేరకు గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రం వచ్చాక అన్ని మతాలను సమాన దృష్టితో చూస్తూ అన్ని మతాల ముఖ్య పండగలను అధికారికంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.దేశం మొత్తంలో క్రిస్మస్ పండగను అధికారికంగా నిర్వహిస్తూ, రెండు రోజులు సెలవులిస్తూ, క్రిస్మస్ సందర్భంగా దాదాపు 2 లక్షల 85వేల మంది క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు నూతన బట్టలిచ్చి, విందు ఇస్తున్న గొప్ప సంస్కృతిని నెలకొల్పిన ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అని అన్నారు.అంతే కాకుండా క్రిస్టియన్ మైనారిటీ సోదరుల ఆత్మగౌరవం పెంపొందించేలా వారికి 2 ఎకరాల స్థలంలో 10 కోట్ల రూపాయలతో క్రిస్టియన్ భవనం నిర్మించడానికి కూడా శంకుస్థాపన చేశారన్నారు.గతంలో ఎప్పుడూ లేనివిధంగా చర్చిల నిర్మాణానికి, మరమ్మత్తులకు, ఆధునీకరణకు, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వ నిధులు ఖర్చు పెట్టేందుకు అనుమతినిచ్చిన ఏకైక ప్రభుత్వం కూడా తెలంగాణ అని తెలిపారు. క్రిస్టియన్ విద్యార్థులు నాణ్యమైన విద్య పొందేందుకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో అడ్మిషన్లు ఇస్తున్నారని, విదేశాల్లో విద్య అభ్యసించేందుకు ఓవర్సీస్ స్కాలర్ షిప్ 20 లక్షల రూపాయలు అందిస్తున్నారని తెలిపారు.క్రిస్టియన్ యువతకు ఉపాధి కల్పించేందుకు డ్రైవర్ ఎంపవర్ మెంట్ కింద 60 శాతం సబ్సిడీతో కార్లను అందిస్తున్నారని, ఉపాధి శిక్షణ ఇస్తున్నారని, 10 లక్షల వరకు సబ్సిడీ అందేలా బ్యాంకు లింకేజీతో రుణాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు 1718 మందికి 19 కోట్ల రూపాయలను సబ్సిడీగా అందించిందన్నారు.జెరూసలేంకు వెళ్ళే క్రిస్టయన్ భక్తులకు ప్రయాణ వసతులు కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ అన్నారు. టిఎస్ ప్రైమ్ కింద క్రిస్టియన్ మైనారిటీ యువతను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తున్నారని, ఐటి పారిశ్రామిక వేత్తల కోసం ఐటి పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇలా క్రిస్టియన్ మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ గారి నాయకత్వంలో కృషి చేస్తోందని, దీనిని క్రిస్టియన్లందరూ గుర్తించి కేసిఆర్ కు మద్దతుగా నిలబడాలని కోరారు. మరోసారి క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు కిషన్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.




## నందనవనంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన బానోత్ సుజాత నాయక్

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : హస్తినాపురం డివిజన్ నందనవనం లో గల న్యూ జారుసలెం మినిస్ట్రీస్ వారి ఆహ్వానం మేరకు కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్టియన్ మైనార్టీస్ కి సంక్షేమం కోసం పాటుపడతాని తెలిపారు ఈ కార్యక్రమంలో హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ అనిత సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్థానిక నాయకులు గోపి మధు రాయలసీమ మధు తదితరులు పాల్గొన్నారు

## క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు: సబితా ఇంద్రారెడ్డి



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి క్రైస్తవ సోదర సోదరీమణులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు జన్మించిన ఈ శుభ దినాన అందరికీ మేలు శాంతి సౌభాగ్యాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ వేడుక ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం నింపాలని ఇంటింటా ఆనందపు కాంతులు వెల్లివిరియాలని అభిలషించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని మతాలను కులాలను సమానంగా గౌరవిస్తూ క్రిస్మస్ సందర్భంగా ప్రభుత్వం తరుపున అర్హులైన వారికి కానుకలు అందించినట్లు తెలిపారు.క్రైస్తవులు ఘనంగా పండుగ జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

# ఇటుక బట్టి బడా వ్యాపారుల భూ దందాను అరికట్టాలి

## తక్షణమే తహసిల్దార్ చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ వినతి



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండలంలోని చిమిర్యాల గ్రామంలో పెద్ద చెరువు నుండి నల్ల మట్టిని అక్రమంగా ఇటుక బట్టీలకు బడా వ్యాపారులు ఇటుక బట్టి యజమాన్యం అక్రమంగా తరలిస్తున్నారని తాసిల్దార్ కి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య,మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ తాసిల్దార్ కి వినతిపత్రం ఇచ్చి మాట్లాడుతూ మండలంలోని చిమిర్యాల గ్రామంలో పెద్ద చెరువు నుండి నల్లమట్టిని రంగారెడ్డి జిల్లాకు చెందిన బడా వ్యాపారులు ఇటుక యజమాన్యం అక్రమంగా 50 టిప్పర్ల ద్వారా గత నాలుగు రోజులు గా తరలించుకుపోతున్నారని అన్నారు.ఈ మట్టిని ఇక్కడి రైతులు పంట పొలాల్లో పోసినట్లయితే చెరసారం పెరిగి అధిక దిగుబడి ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.అలాంటి ఈ మట్టిని ఇక్కడి నుండి వేరే ప్రాంతాలకు తరలించడం మూలంగా పర్యావరణం దెబ్బతింటుందన్నారు.అలాగే ఓవర్ లోడ్ నుండి కూడా తొందరగా ఖరాబ్ అవుతున్నాయి అని ప్రశ్నించారు. తక్షణమే విచారణ చేసి అక్రమ నల్ల మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు అన్నారు




## టియుడబ్ల్యూజె రంగారెడ్డి జిల్లా మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్ : రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఈనెల 30వ తేదీన ఇబ్రహీంపట్నం కొంగరకలాన్ లో జరిగే టీయుడబ్లుజే-143 రంగారెడ్డి జిల్లా మహాసభల పోస్టర్ ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ లో ఈరోజు ఆవిష్కరించారు. ఈనెల 30వ తేదీన జరిగే జిల్లా మహాసభలకు హాజరు కావాలని కోరుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం కమిటీ ఎమ్మెల్యే ను కోరారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్లుజే-143 రాష్ట్ర నాయకులు ఉప్పు సత్యనారాయణ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గాదం రమేష్ ఉపాధ్యక్షులు తగరం సత్యనారాయణ సతీష్ యాదవ్ ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు చిత్రం సైదులు ప్రధాన కార్యదర్శి ఓరుగంటి నాగరాజు టెంజు అధ్యక్షులు బొంగు భరత్ గౌడ్ కార్యదర్శి సురేష్ నాయకులు గిరిగౌడ్ రవికుమార్ లింగస్వామి అనిల్ ఆనంద్ శంకర్ శ్రీనివాస్ సాయిరాం కరణ్ అజయ్ ధర్మనాయక్ రాఘవేందర్ శ్రీరామ్ సురేందర్ భరత్ వెంకట్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



## గుర్రం గూడ లార్డ్స్ స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

బాలాపూర్, వార్త మిర్రర్ : గుఱ్ఱం గూడా లోని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ సిద్దాల బీరప్ప , వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి , డైరెక్టర్స్ అనురాధ, శ్రీలత, ప్రిన్సి పల్ వెంకటేష్ , టీచర్స్ అధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు . చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ , జీసస్ క్రీస్తు పుట్టుక, ఆయన ఉపదేశాల గురించి వివరించారు. వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులందరికీ జీసస్ ఆయురారోగ్యాలు , మంచి చదువును ప్రసాదించాలని , కోరారు. డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ , వస్తున్న కరోన ముప్పునుండి కాపాడుకోవాలని, తప్పని సరిగా మాస్కులు ధరించి ఆరోగ్యాని, కాపాడుకోవాలని సూచించారు . చివరిగా స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేష్ మాట్లాడుతూ, విద్యార్థులు చేసిన వివిధ ప్రోగ్రామ్స్ ను పొగిడి, విలువైన బహుమతులు అందించడం జరిగింది.చివరికి జాతీయ గీతం తో క్రిస్టమస్ వేడుకలు ముగించారు.






## రాష్ట్ర సగర క్రికెట్ టోర్నమెంట్ విజేతగా మెహబూబ్ నగర్ టీం

### బహుమతులు ప్రధానం చేసిన క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సగర క్రికెట్ టోర్నమెంట్స్ నీ నిర్వహించారు మూడు రోజులుగా 16 జిల్లాల జట్లు ఆడడం జరిగింది సెమీఫైనల్ విజేతలు గా నిలిచిన మహబూబ్ నగర్ సంగారెడ్డి రెండు జట్లు తలపడ్డాయి ఫైనల్ మ్యాచ్ వీక్షించడానికి ముఖ్య అతిథులుగా క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న సగర రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్ పాల్గొన్నారు విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆస్కామి మారుతి సాగర్ హరీష్ సాగర్ ఆంజనేయులు ఉదయ్ ముత్యాల హరికిషన్ కోరిక సత్యం సందుపట్ల రామ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

## ఉచిత రేషన్ పంపిణీని ఏడాది పొడిగించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు: బత్తుల జంగయ్యగౌడ్




చౌటుప్పల్ వార్త మిర్రర్: 2020 కరోన సమయం నుండి ఉచితంగా పంపిణీ చేస్తున్న బియ్యం,గోధుమల సరఫరాను మరో సంవత్సరం పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోదీ గారికి ఓబీసీ మోర్చారాష్ట్ర కార్యవర్గ సభ్యులు బత్తుల జంగయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం పేదల పక్షపాతిగా పనిచేస్తుందని అన్నారు.మరో ఏడాది పాటు పొడిగించడం వల్ల సుమారు 81 కోట్ల మందికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు.



## డిగ్రీకళాశాల ఏర్పాటుకై మంత్రికి వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

చౌటుప్పల్ వార్త మిర్రర్: డిగ్రీ కళాశాల ఏర్పాటుకై ఎన్నో సంవత్సరాలుగా పోరాడుతున్న ఇప్పటికి మంజూరు చేయలేదని స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ అమలుకు నోచుకోలేదని ఇప్పటికైనా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని చౌటుప్పల్ ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి పల్లె శివకుమార్ ఆధ్వర్యంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది. చౌటుప్పల్ లో డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఇంటర్ తర్వాత ఎంతో మంది తమ చదువుకు స్వస్తి పలుకుతున్నారని అన్నారు.డిగ్రీ కళాశాల ఏర్పాటుకోసం పోరాడిన 21మంది పైన ఉన్న కేసులను కూడా ఎత్తివేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మండల అధ్యక్షులు బర్రె రాజుపేరియార్,తీగుళ్ల శ్రీనివాస్,నెరడి సాయి,మణికంఠ,తదితరులు పాల్గొన్నారు.




# బూస్టర్ డోస్‌లో మనమే టాప్

### దేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ

### మరింత వేగవంతానికి చర్యలు

### కరోనా కొత్త వేరియంట్‌పై భయం వద్దన్న నిపుణులు

హైదరాబాద్, డిసెంబర్ 24 : కొవిడ్ బూస్టర్‌డోస్(ప్రికాషన్‌డోస్) పంపిణీలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. సీఎం కేసీఆర్ మార్గనిర్దేశనంలో వైద్యారోగ్యశాఖ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతో ఇది సాధ్యమైంది. రాష్ట్రంలో అన్ని వయసుల వారికి రెండు డోసుల వ్యాక్సినేషన్ 100% పూర్తికాగా, మూడో డోస్ 48% మంది తీసుకొన్నారు. రాష్ట్రంలోని 60 ఏండ్లకు పైబడిన వృద్ధుల్లో సుమారు 65% మంది, 18-59 ఏండ్ల వయసువారిలో 45% మంది బూస్టర్‌డోస్ వేసుకున్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. బూస్టర్ డోస్ పంపిణీలో తెలంగాణ కంటే బీజేపీ రాష్ట్రాలు వెనుకబడి ఉండటం గమనార్హం. మధ్యప్రదేశ్‌లో ఇప్పటివరకు ఏ వయసు వర్గం వారికి కూడా టీకాల పంపిణీ 100% పూర్తి కాలేదు. బీఎఫ్-7, బీఏ-5, ఎక్స్‌బీబీ వేరియంట్లపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో బూస్టర్ డోస్ పంపిణీని మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఎక్కువ సంఖ్యలో టీకాలు సరఫరా చేయాలని మంత్రి హరీశ్‌రావు శుక్రవారం కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయకు విజ్ఞప్తి చేశారు. కొవిషీల్డ్ వ్యాక్సిన్ నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని, కార్బొవాక్స్ నిల్వలు అసలే లేవని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రతి ఒక్కరూ రెండు డోసులు తీసుకున్నందున రోగనిరోధక శక్తి పెరిగిందని, కొత్త వేరియంట్ల విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు చెప్తున్నారు. ప్రజలు కొవిడ్ జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉంటే చాలని సూచిస్తున్నారు.

### బూస్టర్ డోస్ తీసుకోవడం అవసరం: మంత్రి హరీశ్‌రావు

కొవిడ్ వ్యాక్సిన్ బూస్టర్ డోసు వేసుకోవడంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలవడం పట్ల ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో తీసుకున్న చర్యలు, అవగాహనా కార్యక్రమాలు, వైద్య సిబ్బంది శ్రమ అందులో దాగి ఉన్నాయని ట్వీట్ చేశారు. కరోనా నుంచి మనల్ని మనం కాపాడుకోవడంలో బూస్టర్ డోసు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. చైనా సహా పలు దేశాల్లో కొత్త వేరియంట్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒకరూ బూస్టర్ డోసు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రాలకు బూస్టర్ డోసు పంపిణీ చేయాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరామని, త్వరలో అవసరమైనన్ని డోసులు పంపిణీ చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందాం

### మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో 18 కోట్ల నిధులతో చౌటుప్పల్ నుండి సంగెం వరకు డబులు రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ18 కోట్ల నిధులతో డబుల్ రోడ్డుకు శంకుస్థాపన చేసుకున్నామని అలాగే మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల సమస్య ఎక్కడ ఉన్నా ఖచ్చితంగా బాగుచేసుకుందామని తెలిపారు.మునుగోడు ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడి ఉన్న సమయంలో 2014లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ గెలిచిన తర్వాతే అభివృద్ధి జరిగిందన్నారు. తర్వాత 2019లో వచ్చిన ఎమ్మెల్యే పట్టించుకోవడంతో మళ్లీ మునుగోడు అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకున్నారు కాబట్టే మళ్లీ అభివృద్ధి జరుగుతుందని మునుగోడు లో ఉన్న పలు సమస్యలపై నిత్యం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు.నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతి, మునుగోడు ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ,సర్పంచ్ బక్క స్వప్న శ్రీనాథ్, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్



రెడ్డి, వార్డు సభ్యులు దోర్నాల సత్తిబాబు, బండ్ల శ్రీకాంత్, బోయిని నరసింహ, బండ్ల భాగ్యమ్మ, సీనియర్ నాయకులు చెక్క రాములు, చెక్క బాలకిషన్, చెక్క లింగస్వామి, కౌన్సిలర్ లు బాబా షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.

# అజాత శతృవు ..నిస్వార్థ రాజకీయ నేత

### వాజ్‌పాయ్ జయంతి సందర్భంగా నేడు సుపరిపాలనా దినోత్సవం

న్యూఢిల్లీ,డిసెంబర్24 : భారత రాజకీయాల్లో అజాత శతృవుగా పేరుగాంచిన అనన్య సామాన్యుడు దివంగత వాజ్‌పేయి. ఆయననిస్వార్థ రాజకీయ దురంధురుడు. 1924 డిసెంబర్ 25న మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్లో జన్మించిన అటల్ బిహారీ వాజ్‌పేయి భారతీయ జనతా పార్టీ తరపున ప్రధాన మంత్రి పదవిని పొందిన తొలి నాయకుడు. కేంద్ర మంత్రిగా, ప్రధానిగా ఆయన చేసిన కాలంలో అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. అటల్ బిహారీ వాజపేయి ఆజన్మ బ్రహ్మచారి. భారత రాజకీయాల్లో ఆజాత శతృవుగా, నిరాడబంరునిగా జీవించిన అరుదైన వ్యక్తి స్వర్గీయ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయ్. వాజ్‌పేయ్ పేరు లేకుండా భారత రాజకీయాల పరిణామ క్రమాన్ని చూడలేం. భారతదేశానికి ప్రధానిగా పనిచేసిన వారిలో అందరికన్నా దేశంలో సరికొత్త రాజకీయాలకు శ్రీకారం చుట్టారు. దేశహితమే వాజ్‌పేయ్ అభిమతమన్నట్లుగా ఆయన జీవితాంతం పనిచేశారు ఆయన దేశానికి చేసిన విశేష సేవలకు గాను భారత ప్రభుత్వం మార్చి 12, 2015లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. ఆయన పుట్టినరోజు అయిన డిసెంబర్ 25ను సుపరి పాలనా దినంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఏటా ఇప్పుడు డిసెంబర్ 25ను సుపరిపాలనా దినంగా పాటిస్తున్నారు. 2015 మార్చి 27న ఆనాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, వాజపేయికి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రదానం చేసారు. అనారోగ్యంతో పూర్తిగా మంచంపై ఉన్న వాజపేయికి భారతరత్న ప్రదానం చేయడానికి స్వయంగా ఆనాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ వాజపేయి నివాసానికి తరలి వెళ్ళారు. హిందీ, ఆంగ్లము, సంస్కృతంలో అత్యంత ప్రతిభావంతునిగా పట్టభద్రుడైన వాజ్‌పేయ్ అనర్గళ ఉపన్యాసకుడు. చతురోక్తులతో సమ్మోహితులను చేసే రాజకీయ స్రష్ట. 14వ లోక్ సభ ముగిసేవరకు పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన రెండుసార్లు




రాజ్యసభకు కూడా ఎన్నికయ్యారు. 1968 నుండి 1973 వరకు జనసంఘ్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసి, 1980 నుండి 1986 వరకు భారతీయ జనతా పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. 1996లో తొలిసారిగా ప్రధానమంత్రి పదవి యోగం లభించినా అది 13 రోజులకే పరిమితమైంది. 1998లో రెండో పర్యాయం ప్రధానమంత్రి పదవి పొంది 13 మాసాలు పాలించారు. 1999లో 13వ లోక్‌సభ ఎన్నికల అనంతరం మరోసారి ప్రధానమంత్రి పదవి చేపట్టి 2004 వరకు పదవిలో ఉన్నారు. అలుపెరుగని ఈ రాజకీయ నాయకుడికి 1994లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించింది. మొదటి కాంగ్రేసేతర ప్రభుత్వమైన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖను నిర్వహించి ప్రపంచనేతల ప్రశంసలు పొందారు. వాజపేయి గ్వాలియర్‌లో ఆర్య సమాజపు యువ విభాగమైన ఆర్య కుమార్ సభతో తన సామాజిక కార్యశీలతను ప్రారంభించి, 1944లో ఆ విభాగానికి ప్రధాన కార్యదర్శి అయ్యాడు. ఆయన 1939 లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో కూడా చేరాడు. బాబా ఆమ్టే ప్రభావంతో ఆయన 1940-44 లలో అధికార్ల శిక్షణా కేంద్రానికి హాజరైనాడు. ఆయన 1947 లో 'పూర్తి స్థాయి సేవకుడు' అనగా ఆర్.ఎస్.ఎస్. ప్రచారక్ అయ్యాడు. ఆయన దేశ విభజన తర్వాత జరిగిన అల్లర్ల వల్ల న్యాయశాస్త్ర విద్యా భ్యాసాన్ని మధ్యలోనే ఆపేశాడు. 1942 ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో, ఆయన తన అన్న ప్రేమ్‌తో కలిసి 23 రోజుల పాటు అరెస్టయిన సందర్భంలో వాజపేయికి తొలిసారిగా రాజకీయాలతో పరిచయమేర్పడింది. 1954లో కాశ్మీరులో కాశ్మీరేతర భారతీయ సందర్శకులను చిన్నచూపు చూస్తున్నారన్న విషయమై నిరసన ప్రకటిస్తూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించి నప్పుడు, వాజపేయి ఆయన వెంటే ఉన్నాడు. ముఖర్జీ ఈ నిరాహారదీక్షా సమయంలోనే కాశ్మీరు జైలులో మరణించాడు. 1957లో వాజపేయి బల్రామ్‌పూర్ నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యాడు. ఆయన వాగ్దాటి మూలంగా, అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఏదో ఒకరోజు వాజపేయి దేశ ప్రధాని అవుతాడని ఊహించాడు. ఆయనకు గల వాగ్దాటి, సంస్థాగతమైన నైపుణ్యాల కారణంగా జనసంఘ్‌లో ముఖ్యనేతగా ఎదిగాడు. నానాజీ దేశ్‌ముఖ్, బాల్‌రాజ్ మధోక్, లాల్ కృష్ణ అద్వానీలతో కలిసి జనసంఘ్‌ను జాతీయస్థాయి ప్రాముఖ్యతను సంతరించుకునే దిశగా నడిపించాడు. ఎన్‌డిఏ పార్టీల కూటమితో 1998 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిజెపి అన్ని పార్టీల కంటే అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంది. ఈ కాలంలో భావసారూప్యత కలిగిన పార్టీలన్ని కలిసి నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌గా యేర్పడ్డాయి. వాజపేయి రెండవసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించాడు. అయితే ఆనాడే వాజ్‌పేయ్ చేసిన ప్రకటన ఇప్పుడు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎప్పటికైనా బిజెపి సంపూర్ణ మెజార్టీ సాధించి అధికారంలోకి వస్తుందని ప్రకటించాడు. ఇప్పుడు మోడీ నాయకత్వంలో ఆయన కల నెరవేరింది.

# ప్రేమతత్వమే ఏసు మార్గం

### క్రీస్తు జన్మించిన రోజునే క్రిస్మస్

విజయవాడ,డిసెంబర్24: ఏసు క్రీస్తు పుట్టిన రోజును క్రిస్మస్‌గా జరుపుకుంటారు. ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్మస్. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు దీన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఏసు అంటే రక్షకుడు అని అర్థం. క్రిస్‌మస్ క్రైస్తవులకు ముఖ్యమైన పండగ. దేవుడు కొలువుదీరేది ఆత్మలో అయితే... దానికి మార్గం- క్రీస్తు బోధించిన ప్రేమతత్వం, కరుణ, క్షమ. 'సంపూర్ణ మానవత్వమే మనిషిని మహాపురుషుడిగా, దైవస్వరూపుడిగా మారుస్తుంది'- ఇదే క్రిస్మస్ పర్వదినం ద్వారా సమస్త మానవాళికి అందే శుభసందేశం. కొంతమంది క్రైస్తవులు డిసెంబర్ 25న, మరికొంత మంది ఆర్థడాక్స్ చర్చిలకు చెందిన క్రైస్తవులు జనవరి 7న క్రిస్టమస్‌ను జరుపుకుంటారు. జీసస్ జన్మించి నేటికి రెండు వేల ఏళ్లు దాటినా కరుణా మయుడుగా, దయామయుడుగా ఆయన క్రైస్తవుల ఆరాధనలను అందుకుంటున్నాడు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైవస్తవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ క్రిస్మస్. క్రీస్తు జన్మించిన రోజు కావడం వల్లే క్రిస్మస్ జరుపుకుంటున్నారు.



రెండు వేల ఏళ్ల కిందట రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టస్ సీజర్ తన రాజ్యంలో ఎంత మంది జనాభా ఉన్నారో లెక్కించాడు. సులభంగా ఈ లెక్కలు సేకరించడానికి వీలుగా ప్రజలందరూ ఎవరి స్వగ్రామాలకు వాళ్లు డిసెంబరు 25 తేదీలోగా చేరుకోవాలని ఆజ్ఞాపించాడు. అదే సమయంలో రోమన్ సామ్రాజ్యంలోని నజరేతు పట్టణంలో ఉండే మేరీతో జోసెఫ్‌కు పెళ్లి కుదిరింది. ఒక రోజున మేరీకి గాబ్రియేల్ అనే దేవదూత కలలో కనబడి 'ఓ మేరీ! నీవు దైవానుగ్రహం పొందావు. కన్యగానే గర్భం దాల్చి ఓ కుమారునికి జన్మనిస్తావు. నీకు పుట్టే బిడ్డకు ఏసు అని పేరు పెట్టాలి. అతడు దేవుని కుమారుడు' అని చెప్పాడు. నజరేయుడైన యేసుగా కూడా పిలవబడే ఈయన క్రైస్తవ మత మూల పురుషుడు. ఇందులో క్రీస్తు అన్న పదము గ్రీకు భాషలో క్రీస్తోస్ ('అభిషిక్తుడు') అనే అర్థం వచ్చే పదం నుండి పుట్టిన ముకుటం. ఇది హీబ్రూలో 'మెసయ్యా'కు సమానార్థము కలపదము. రెండువేల సంవత్సరాల క్రితం సంగతి. ఒక అభాగ్యురాలు, సమాజ నిరాపేక్షకు గురైన ఒక స్త్రీ ఆ జనం ఎదుట దోషిగా నిలబడింది. ఆమె చుట్టూ ఉన్నవారి చేతుల్లో రాళ్ళు. పాపం చేసినవారిని రాళ్ళతో కొట్టి చంపడం ఆ దేశంలో ఉన్న దారుణమైన ఆచారం. ఇంతలో వారి మధ్యలోకి ఒక ఆజానుబాహువు వచ్చాడు. ఆయన ముఖంలో తేజస్సు. రాళ్ళతో కొట్టబోతున్నవారు ఒక్కక్షణం ఆగారు. 'మీలో పాపం చేయనివారెవరు? పాపం చేయని వారు ఎవరైనా ఉంటే, ముందుగా వారే రాయి విసరండి' అన్నాడాయన. అంతా ఒక్కసారి వెనుతిరిగారు. వారి చేతుల్లోని రాళ్ళు కింద పడ్డాయి. ఆమె చేతులు జోడించి ఆయన ముందు మోకరిల్లింది. ఆయనే ప్రభువైన యేసుక్రీస్తు. పాపం చేసినవారికి శిక్ష విధించడం కాదు. పాపమే మరణించాలి. అలా జరిగితే పాపంలేని మనిషి పాపరహితుడై యేసుక్రీస్తులా మారతాడని దేవుని నమ్మకం. అందుకే నశించిన దాన్ని వెదికి రక్షించే నిమిత్తం ఆయన తన అద్వితీయ కుమారుడైన యేసు క్రీస్తును ఈలోకానికి పంపాడని విశ్వసిస్తారు. అలా సమస్త మానవాళి పాపపరిహారార్థం దేవుడు నరుడిగా జన్మించిన పవిత్రమైన రోజే క్రిస్మస్. యేసుక్రీస్తు జన్మించినప్పుడు ఆకాశంలో ఒక నక్షత్రం వెలసింది. ఆ నక్షత్రాన్ని అనుసరించి వెళ్ళి బాలయేసును దర్శించిన ముగ్గురు జ్ఞానులు పరమానంద భరితులయ్యారు. ఆ సంతోషానికి గుర్తుగా వారు బాలయేసుకు మూడు కానుకలను సమర్పించారు. అవి బంగారము, బోళం, పరిమళ సాంబ్రాణి. వారు సమర్పించిన బంగారం క్రీస్తు ప్రభువు పరిశుద్ధతకు, పవిత్రతకు చిహ్నంగా కనబడుతుంది. బోళం సమర్పణకు సూచన. తండ్రి అయిన దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును ప్రేమతో సమర్పించిన రీతిలో అందరూ ఒకరిపట్ల మరొకరు ప్రేమానురాగాలు కలిగి ఉండటం, ద్వేషాన్ని విడనాడటం క్రిస్మస్ పర్వదినం ప్రాముఖ్యం. ఇక ఆనాడు జ్ఞానులు కానుకగా సమర్పించిన పరిమళ సాంబ్రాణిని ఆరాధనకు సూచనగా లేఖనాలు పేర్కొంటాయి. అహంకారంతో అవమానం, వినయ విధేయతలతో జ్ఞానం కలుగుతాయి. నీ కన్నతండ్రి హితోపదేశం విను, నీ తల్లి వృద్ధాప్యంలో ఉంటే ఆమెను నిర్లక్ష్యం చేయకు- ఇవి క్రీస్తు పలికిన అమృత వాక్కులు. తప్పిపోయిన గొర్రె వంటి అమాయక ప్రజలను వెదికి రక్షించేందుకు ఈ లోకంలోకి వచ్చిన ప్రభువుగా ఆయనను కీర్తిస్తారు. ఇందుకు సాదృశ్యంగా ఆయన జన్మించినప్పుడు ఆ శుభవర్తమానం అమాయకులైన గొర్రెల కాపరులకే ముందుగా తెలియడం ఆశ్చర్యానుభూతి కలిగించే విషయం.




# రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్.. జియో వశం

తమ్ముడి సంస్థ అన్న గుప్పిట్లోకి వచ్చింది. అనీల్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్.. ముకేశ్ అంబానీ కంపెనీ రిలయన్స్ జియో వశమైంది. జియో అనుబంధ సంస్థ రిలయన్స్ ప్రాజెక్ట్స్ అండ్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్ (ఆర్‌పీపీఎంఎస్‌ఎల్).. రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్‌లోని 100 శాతం వాటాను దక్కించుకున్నది.దాదాపు రూ.3,725 కోట్లకు రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ టవర్లు, ఫైబర్ ఆస్తులను సొంతం చేసుకున్నది. కాగా, దివాలా తీసిన రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్‌ను రూ.3,720 కోట్లతో కొనేందుకు 2019 నవంబర్‌లోనే జియో ముందుకొచ్చిన విషయం తెలిసిందే.ఈ బిడ్‌కు రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ రుణదాతలు అంగీకరించారు. ఈ క్రమంలో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్టీ) సైతం ఆర్‌పీపీఎంఎస్‌ఎల్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీ తాజాగా పూర్తయ్యింది. దేశవ్యాప్తంగా రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్‌కు 43,540 మొబైల్ టవర్లున్నాయి. దాదాపు 1.78 లక్షల రూట్ కిలోమీటర్ల మేర ఫైబర్ ఆస్తులున్నాయి.



# ఫారెక్స్ రిజర్వులు డౌన్

వరుసగా ఐదు వారాలుగా పెరుగుతూ వచ్చిన విదేశీ మారకం నిల్వలు భారీగా తగ్గాయి. ఈ నెల 16తో ముగిసిన వారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 571 మిలియన్ డాలర్లు తగ్గి 563.499 బిలియన్ డాలర్లకు పడిపోయినట్లు రిజర్వు బ్యాంక్ తాజాగా వెల్లడించింది.అంతక్రితం వారంలో రిజర్వులు 2.91 బిలియన్ డాలర్లు పెరిగి 564.06 బిలియన్ డాలర్లకు చేరుకున్న విషయం తెలిసిందే. విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ పడిపోవడం ఇందుకు కారణమని విశ్లేషించింది. గతవారానికిగాను 500 మిలియన్ డాలర్లు తగ్గి 499.624 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అలాగే పసిడి రిజర్వులు 150 మిలియన్ డాలర్లు తరిగిపోయి 40.579 బిలియన్ డాలర్లకు జారుకున్నాయి.




# బీహెచ్ఈఎల్‌లో బాయిలర్ల తయారీ

సుమిటోమో ఎస్‌హెచ్ఐ ఎఫ్‌డబ్ల్యూ, ఫిన్లాం డ్ (ఎస్ఎఫ్‌డబ్ల్యూ)తో భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్) జట్టు కట్టింది.దేశ, విదేశీ మార్కెట్లలో సర్క్యులేటింగ్ ఫ్లూయిడైజ్డ్ బెడ్ కం బ్యూషన్ (సీఎఫ్‌బీసీ) బాయిలర్ల డిజైనింగ్, ఇంజినీరింగ్, తయారీ, ఎరెక్షన్, కమిషనింగ్, అమ్మకాల కోసమే ఈ ఒప్పందం జరిగినట్టు భెల్ తెలిపింది.

# వణికిస్తున్న మంచు తుఫాన్

## అమెరికాలో వేలాది విమానాలు రద్దు

## పలు రహదారులు మూసివేత.. క్రిస్మస్ వేడుకలకు ఆటంకం



వాషింగ్టన్, డిసెంబర్ 23: అమెరికాను మంచుతుఫాన్ వణికిస్తున్నది. నాలుగు దశాబ్దాల్లో ఎన్నడూ చూడని కనిష్ఠ ఉష్ణోగ్రతలు అక్కడ నమోదవుతున్నాయి. మంచుతుఫాన్ కారణంగా అమెరికాలో రెండు వేలకు పైగా విమానాలను రద్దు చేశారు. మైనస్ 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్నది. చలికి ప్రజలు గజగజ వణుకుతున్నారు. క్రిస్మస్ వారాంతం వరకు ఇదే పరిస్థితి కొనసాగవచ్చునని నిపుణులు అంచనా వేస్తున్నారు. మంచు కారణంగా ఇప్పటికే పలు రహదారులను మూసివేశారు. బయటకు వెళ్తే గడ్డకట్టుకు పోయే ప్రమాదముందని హెచ్చరికలు చేశారు. క్రిస్మస్ వేడుకలను తమవారితో గడపడానికి ముందుగా ప్రయాణ ఏర్పాట్లు చేసుకున్న వారు విమానాల రద్దుతో తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు 2,200 విమానాలను రద్దు చేశామని, మరో 900 విమాన సర్వీసులను రద్దు చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మంచు తుపాను నేపథ్యంలో అమెరికా వాసులు జాగ్రత్తగా ఉండాలని ఆ దేశ అధ్యక్షుడు జో బైడన్ కోరారు. గత 40 ఏండ్లలో ఎన్నడూ చూడని పరిణామమని ఆయన వ్యాఖ్యానించారు.

# అన్‌లిమిటెడ్ కాలింగ్, డేటా బెనిఫిట్స్ : జియో హ్యాపీ న్యూఇయర్ 2023 ప్లాన్ లాంఛ్

2022 కాలగర్భంలో కలిసిపోతుండగా రిలయన్స్ జియో ఆకట్టుకునే ఆఫర్‌తో హ్యాపీ న్యూ ఇయర్ 2023 ప్లాన్‌ను లాంఛ్ చేసింది. రూ .2023 విలువైన ఈ ప్లాన్‌లో భాగంగా అన్‌లిమిటెడ్ కాలింగ్ బెనిఫిట్స్, అధిక డేటాతో 252 రోజుల వ్యాలిడిటీని జియో ఆఫర్ చేస్తోంది. జియో.కాంపై రూ .2023 ప్లాన్ అందుబాటులో ఉంది.ఈ ప్లాన్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకోవాలనుకునే యూజర్లు మైజియో యాప్‌తో పాటు గూగుల్ పే, ఫోన్‌పే సహా థర్డ్ పార్టీ మొబైల్ రీచార్జి ప్లాట్‌ఫాంల ద్వారా సబ్‌స్క్రైబ్ చేసుకోవచ్చు. ఇక న్యూ జియో హ్యాపీ న్యూ ఇయర్ ప్లాన్‌లో భాగంగా పలు బెనిఫిట్లను కంపెనీ ఆఫర్ చేస్తోంది. 252 రోజుల వ్యాలిడిటీతో 9 నెలల అన్‌లిమిటెడ్ కాలింగ్ ఆఫర్ చేస్తోంది.ప్రతిరోజూ 2.5జీబీ డేటాతో పాటు రూ .2023 ప్లాన్ జియో యాప్స్ సబ్‌స్క్రిప్షన్‌తో పాటు , రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పంపే వెసులుబాటు కల్పిస్తుంది. న్యూ సబ్‌స్క్రైబర్లకు న్యూ ఇయర్ ఆఫర్ కింద కాంప్లిమెంటరీ ప్రైమ్ మెంబర్‌షిప్‌ను జియో కల్పిస్తోంది. న్యూ ప్లాన్‌తో పాటు ప్రస్తుత రూ. 2999 ప్లాన్‌లో జియో పలు అదనపు ఆఫర్లను అందిస్తోంది. 75జీబీ అదనపు హైస్పీడ్, 23 రోజుల అదనపు వ్యాలిడిటీని ఆఫర్ చేస్తోంది.




# స్టాక్ మార్కెట్లకు కొవిడ్ దెబ్బ.. భారీ నష్టాల్లో ముగిసిన

కరోనా మహమ్మారి స్టాక్ మార్కెట్‌లను తీవ్రంగా దెబ్బకొట్టింది. దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ భారీ నష్టాలతో ముగిశాయి. ఇప్పటికే గత మూడు సెషన్‌ల నుంచి నష్టాలు చవిచూస్తున్న స్టాక్‌మార్కెట్‌లు వరుసగా నాలుగో సెషన్ లోనూ నష్టాలను మూటకట్టుకున్నాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న కరోనా కేసులతో పాటు, అమెరికన్ ఫెడ్ మరోసారి వడ్డీ రేట్లను పెంచుతుందనే అంచనాలతో మదుపరుల సెంటిమెంట్ దెబ్బతిన్నది.దాంతో ఇన్వెస్టర్‌లు అమ్మకాలకు మొగ్గు చూపారు. ఇవాల్టి ట్రేడింగ్ ముగిసే సమయానికి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 980 పాయింట్లు నష్టపోయి 59,845కి పడిపోయింది. అదేవిధంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 320 పాయింట్లు కోల్పోయి 17,806కి పతనమైంది. ఇవాళ దాదాపు అన్ని సూచీలు నష్టాల్లోనే ముగిశాయి.బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సెన్సెక్స్ లో కేవలం టైటాన్ మాత్రం ఎలాంటి మార్పు లేకుండా నిలిచింది. మిగిలిన కంపెనీల షేర్లు అన్నీ నష్టాల్లోనే ముగిశాయి. టాటా స్టీల్ (4.97), టాటా మోటార్స్ (4.07), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (3.27), బజాజ్ ఫిన్ సర్వ్ (3.07), రిలయన్స్ (2.96) నష్టాలు మూటగట్టుకున్నాయి.



# కర్బన ఉద్గారాలను తగ్గించాలి: రెడ్కో చైర్మన్

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీఎస్ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్నదని, హరితహారం కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు దాదాపు 270 కోట్ల మొకలు నాటిందని తెలిపారు. ఇంధన వినియోగాన్ని, కర్బన ఉద్గారాలను తగ్గించడమే లక్ష్యంగా చేపట్టిన పెర్ఫామ్–అచీవ్–ట్రేడ్ (పీఏటీ) సీంపై రెడ్కో హైదరాబాద్‌లో కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాన్ని నిర్వహించింది.పీఏటీ స్కీంను నిర్లక్ష్యం చేయకూడదని, నిర్దేశిత సమయంలో ఇంధన వినియోగ పత్రాలను అందజేయాలని ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) ఏజీఎం అజయ్‌రాజ్ సూచించారు. ఇంధన పొదుపులో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోలేని పరిశ్రమలు అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందని, లక్ష్యాన్ని చేరుకున్న కంపెనీలకు ఎనర్జీ సేవింగ్ సర్టిఫికెట్లను అందజేస్తామని తెలిపారు.




# ఫ్లిప్‌కార్ట్ నుంచి బయటకు వచ్చేసిన ఫోన్ పే.. భారతీయ కంపెనీగా ఆవిర్భావం

యూపీఐ పేమెంట్ యాప్ ఫోన్ ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ నుంచి బయటకొచ్చేసింది. ఫ్లిప్‌కార్ట్, ఫోన్‌పే మధ్య యాజమాన్య హక్కులను బదిలీ ప్రక్రియ ముగిసింది. దాంతో రెండు కంపెనీలు ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశాయి. ఇకనుంచి ఈ రెండు కంపెనీలు విడి విడిగా పనిచేయనున్నాయి. అయితే.. ఈ రెండిటిలోనూ వాల్‌మార్ట్ ప్రధాన వాటాదారుడిగా కొనసాగనుంది. ఫోన్ పే, ఫ్లిప్‌కార్ట్ కంపెనీల సింగపూర్ ఎంటిటీస్‌కు చెందిన షేర్ హెూల్డర్స్ ఫోన్ పే ఇండియా నుంచి నేరుగా షేర్లను కొనుగోలు చేశారు. దాంతో ఫోన్ పే ఇకపై పూర్తిగా భారత్‌కు చెందిన కంపెనీ అవుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దాంతో ఫోన్ పే ఐపీఓ (ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్)లో చేరనుంది.ఫ్లిప్‌కార్ట్ మాజీ ఎగ్జిక్యూటివ్‌లు అయిన సమీర్ నిగమ్, రాహుల్ చారి, బర్జిన్ ఇంజినీర్ అనే ముగ్గురు 2015లో ఫోన్ పే యాప్‌ను తీసుకొచ్చారు. డిజిటల్ పేమెంట్ యాప్‌లో పాపులర్ అయిన ఫోన్ పేలో 400 మిలియన్ల మంది రిజిష్టర్ చేసుకున్నారు. దేశంలోని 99 శాతం అమెరికాలోని వాల్‌మార్ట్‌కు చెందిన ఫ్లిప్‌కార్ట్ సంస్థ ఫోన్ పేను 2016లో కొనుగోలు చేసింది. 'ఫ్లిప్‌కార్ట్ కంపెనీ ఎన్నో విజయవంతమైన ఎంట్రప్రెన్యూర్‌లను తయారుచేసింది. అంతేకాదు మాజీ ఉద్యోగులు ప్రభావంతమైన వ్యాపారం మొదలుపెట్టారు. ఫోన్ పే సొంతంగా విజయవంతమైన సంస్థగా ఎదిగినందుకు మాకు చాలా గర్వంగా ఉంది' అని ఫ్లిప్‌కార్ట్ సీఈఓ కల్యాణ్ కృష్ణమూర్తి అన్నారు.



# వేలంలో మ్యాచ్ విన్నర్లదే హవా.. ఆల్‌రౌండర్లకు భారీ ధర పెట్టిన ఫ్రాంచైజీలు

కొచ్చిలో జరుగుతున్న ఐపీఎల్ 2023 మినీ వేలంలో ఆల్‌రౌండర్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోయారు. వేలంలో వీళ్లకే భారీ ధర దక్కింది. మ్యాచ్ విన్నర్లు అయిన ఆల్‌రౌండర్లను దక్కించుకునేందుకు ఫ్రాంచైజీలు కోట్లు కుమ్మరించాయి. అత్యధిక ధర పలికిన టాప్ 3లో అందరూ ఆల్‌రౌండర్లే కావడం విశేషం. ఇంగ్లండ్ జట్టు టీ 20 ప్రపంచకప్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన ఆల్‌రౌండర్ సామ్ కరన్‌ను పంజాబ్ కింగ్స్ రూ.18.50 కోట్లకు సొంతం చేసుకుంది. భారత పర్యటనలో, ఇంగ్లండ్ సిరీస్‌లో అదరగొట్టిన ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ వేలంలో కోట్లు కొల్లగొట్టాడు. అతడిని ముంబై ఇండియన్స్ రూ.17.50 కోట్లకు దక్కించుకుంది. 2019 వరల్డ్ కప్ హీరో బెన్‌స్టోక్స్ రూ.16.25 కోట్ల భారీ ధరకు చెన్నై సూపర్ కింగ్స్ కొనుగోలు చేసింది. వెస్టిండీస్ ఆటగాడు జేసన్ హెూల్డర్ రూ.5.75 కోట్లకు అమ్ముడుపోయాడు. వేలంలో అతడిని రాజస్థాన్ రాయల్స్ దక్కించుకుంది. జింబాబ్వేకు చెందిన రమీజ్ రజాను పంబాజ్ కింగ్స్ రూ.50 లక్షలకు సొంతం చేసుకుంది.పోయిన ఏడాది వేలంలో న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ కైల్ జేమీసన్‌ను రూ.15 కోట్ల భారీ ధరకు, ఆస్ట్రేలియా ఆటగాడు గ్లెన్ మ్యాక్స్‌వెల్‌ను రూ.11 కోట్లు వెచ్చించి ఆర్‌సీబీ దక్కించుకుంది.2021లో జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ క్రిస్ మోరిస్ అత్యధిక ధర పలికాడు. రూ. 16.25 కోట్లకు రాజస్థాన్ రాయల్స్ అతడిని కొనుగోలు చేసింది. మోరిస్ రికార్డును సామ్ కరన్ (రూ.18.50కోట్లు)బ్రేక్ చేశాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధరకు అమ్ముడుపోయిన ఆటగాడిగా సామ్ కరన్ రికార్డు సృష్టించాడు. 2015 వేలంలో టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్‌ను రూ.16 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్ కొన్నది.



# మిమ్మల్ని మిస్ అవుతున్నా




ఐదారేండ్లు తెలుగు తెరపై వెలిగిన అందాల తార రకుల్‌ప్రీత్ సింగ్ క్రమంగా ఇండస్ట్రీకి దూరమయ్యింది. లాక్‌డౌన్‌లో రిలీజైన 'కొండపొలం' సినిమా తర్వాత ఆమె తెలుగు చిత్రమేదీ అంగీకరించలేదు. క్రిష్ దర్శకత్వంలో వైష్ణవ్ తేజ్ హీరోగా నటించిన ఈ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. ఈ అపజయంతో అప్పటికే స్లంప్‌లో ఉన్న రకుల్ కెరీర్‌కు పుల్‌స్టాప్ పడింది. పరిస్థితి గమనించిన ఈ నాయిక పూర్తిగా బాలీవుడ్ పైనే దృష్టి సారించింది. అడపాదడపా తమిళ చిత్రాల్లోనూ నటిస్తున్నది. ఈ నేపథ్యంలో రకుల్ మాట్లాడుతూ%ూ%'వరుసగా హిందీలో నటిస్తుండటం వల్లే తెలుగు, తమిళ చిత్రాల్లో నటించలేకపోతున్నా. నేను ముంబైలో ఉండటం కూడా దీనికి మరో కారణం. తమిళంలో కమల్‌హాసన్‌తో 'ఇండియన్ 2', దర్శకుడు ఏఎల్ విజయ్ రూపొందిస్తున్న మరో చిత్రంలో నటిస్తున్నా. తెలుగులోనే సరైన అవకాశం రావడం లేదు. టాలీవుడ్‌లో నా అభిమానులను మిస్ అవుతున్నా అనే ఫీలింగ్ కలుగుతున్నది. వీలు దొరికితే తెలుగులో మరిన్ని చిత్రాల్లో నటించాలని ఉంది' అని చెప్పింది. ప్రస్తుతం ఈ తార హిందీలో 'ఛత్రివాలి', 'మేరీ పత్నీ కా రీమేక్' వంటి చిత్రాల్లో నటిస్తున్నది.

# బాలీవుడ్‌లో పఠాన్ టీజర్ సరికొత్త రికార్డు..!



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఉత్తరాదినే కాకుండా దక్షిణాదిన కూడా ఈయనకు విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. కాగా షారుఖ్ నుండి సినిమా వచ్చి దాదాపు నాలుగేళ్ళయింది. ఈయన సినిమా కోసం అభిమానులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ నాలుగేళ్ల గ్యాప్‌ను పూర్తి చేసేందుకు షారుఖ్ వరుసగా సినిమాలు చేస్తున్నాడు. ప్రస్తుతం షారుఖ్ చేతిలో మూడు సినిమాలున్నాయి. అందులో 'పఠాన్' ఒకటి. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఇప్పటికే చిత్రం నుండి రిలీజైన టీజర్‌కు ప్రేక్షకుల నుండి విశేష స్పందన వచ్చింది. కాగా ఈ సినిమా టీజర్ తాజాగా అరుదైన రికార్డు క్రియేట్ చేసింది. బాలీవుడ్ అత్యధిక లైక్స్ సాధించిన టీజర్‌గా పఠాన్ రికార్డు క్రియేట్ చేసింది. ఇప్పటి వరకు ఈ సినిమా టీజర్‌కు 17లక్షలకు పైగా లైక్స్ వచ్చాయి. షారుఖ్ సినిమా వచ్చి నాలుగేళ్లయినా ఈయన క్రేజ్ మాత్రం తగ్గలేదు. దీని తర్వాత స్థానంలో ఆదిపురుష్ టీజర్ ఉంది. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని యష్ రాజ్ ఫిలింస్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కించాడు. ఈ సినిమా యష్‌రాజ్ ఫిలింస్‌లో బ్యానర్‌లో 50వ చిత్రం కావడం విశేషం. షారుఖ్‌కు జోడీగా దీపికా పదుకొనే నటించింది. జాన్ అబ్రహం కీలక పాత్రలో నటించిన ఈ సినిమాను జనవరి 25 పాన్ ఇండియా లెవల్లో రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



# తుఫాను వచ్చేస్తుంది

అగ్ర హీరో పవన్‌కల్యాణ్ కొత్త సినిమా ప్రకటన ఆదివారం వెలువడింది. ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ తెరకెక్కించబోతున్న ఈ చిత్రానికి 'సాహో' ఫేమ్ సుజిత్ దర్శకత్వం వహించబోతున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ ఆకట్టుకునేలా ఉంది. దీనిపై 'ఫైర్ స్ట్రామ్ ఇజ్ కమింగ్' అనే క్యాప్షన్‌ను జోడించారు. పోస్టర్ మీద 'దే కాల్ హిమ్ ఓజీ' అని రాసి ఉంది. గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నారని సమాచారం. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి రవి.కె.చంద్రన్ సినిమాటోగ్రాఫర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని త్వరలో వెల్లడిస్తామని చిత్రబృందం పేర్కొంది. ప్రస్తుతం పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' చిత్రంలో నటిస్తున్నారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటున్నది.

# అవకాశం వదులుకోను

బాలీవుడ్ భామ సోనాక్షీ సిన్హా తెలుగు తెరకు వస్తుందన్న వార్తలు ఇటీవల వినిపించాయి. టాలీవుడ్ పాన్ ఇండియా ఇమేజ్‌తో బాలీవుడ్ నాయికలు ఇక్కడికి వరుస కడుతున్న నేపథ్యంలో సోనాక్షి రాక ఆశ్చర్యాన్ని కలిగించదు. ఆమె బాలకృష్ణ-అనిల్ రావిపూడి కొత్త సినిమాలో నాయికగా ఎంపికైందనే వార్తలు వినిపించగా..ఇప్పుడు వాటిలో నిజం లేదంటూ సోనాక్షి స్వయంగా వెల్లడించింది. ఇన్‌స్టా ద్వారా ఈ హీరోయిన్ స్పందిస్తూ%ూ%'నేనొక తెలుగు సినిమాలో నటించేందుకు అంగీకారం తెలిపానని వస్తున్న వార్తల్లో నిజం లేదు. ఇప్పటిదాకా నన్నెవరూ టాలీవుడ్ ప్రాజెక్ట్ కోసం సంప్రదించలేదు. తెలుగులో మంచి అవకాశం వస్తే వదులుకోను.' అని తెలిపింది.



# క్రైమ్ కామెడీ 'కీడా కోలా'

తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం 'కీడా కోలా'. విజి సైన్మా పతాకంపై శ్రీపాద్ నందిరాజ్, సాయికృష్ణ గద్వాల్, ఉపేంద్రవర్మ, వివేక్ సుధాంషు, కౌషిక్ నందూరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా జరుగుతున్నది. ఆదివారం నుంచి రెండో షెడ్యూల్ మొదలైంది. 'క్రైమ్ కామెడీ కథాంశమిది. కథ, కథనాలు ఉత్కంఠను పంచుతాయి. తనదైన శైలి కామెడీ అంశాలతో తరుణ్‌భాస్కర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. నటీనటుల వివరాల్ని త్వరలో తెలియజేస్తాం' అని చిత్రబృందం పేర్కొంది.



# సాయిధరమ్ తేజ్ మూవీ నుండి బిగ్ అప్‌డేట్!



మెగా మేనల్లుడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చినా.. తన నటన, అభినయంతో ప్రేక్షకులలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు సాయిధరమ్ తేజ్. 'పిల్లా నువ్వులేని జీవితం' సినిమాతో కెరీర్ ప్రారంభించిన తేజ్.. 'సుబ్రహ్మణ్యం ఫర్ సేల్', 'సుప్రీమ్', 'చిత్రలహరి' వంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. గతేడాది ఈయన నటించిన 'రిపబ్లిక్' మూవీ పాజిటీవ్ టాక్ తెచ్చుకున్న బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ప్రస్తుతం ఈయన కార్తిక్ దండు దర్శకత్వంలో ఓ మిస్టరీ థ్రిల్లర్ సినిమా చేస్తున్నాడు. షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రథమార్థంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలా ఉంటే మేకర్స్ తాజాగా ఈ సినిమాకు సంబంధించిన బిగ్ అప్‌డేట్‌ను ప్రకటించారు. ఈ సినిమా గ్లింప్స్‌ను డిసెంబర్ 7న రిలీజ్ చేయనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ప్రీలుక్ పోస్టర్‌లు సినిమాపై విపరీతమైన క్యూరియాసిటీ పెంచాయి. ఒక ఊరిని వరుస చావులు వెంబటిస్తుంటాయి. ఆ చావులకు గల కారణాలు ఏంటీ అని తెలుసుకోవాడానికి హీరో ఆ ఊరికి వెళ్తాడు. అయితే అక్కడ ఎలాంటి పరిస్థతులు ఎదురయ్యాయి. అసలు ఆ చావుల వెనక ఉన్న మిస్టరీ ఎంటీ అనే నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కినట్లు టాక్. ఈ చిత్రంలో బ్లాక్ మేజిక్ వంటి అంశాలను టచ్ చేసినట్లు టాక్. మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాకు సుకుమార్ కథ, స్క్రీన్‌ప్లేతో అందించడంతో పాటు సహా నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వరా సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. సాయి ధరమ్‌కు జోడీగా సంయుక్త హెగ్డే నటిస్తుంది. ఇక సుకుమార్ కథ అందించడంతో ఈ సినిమాపై ప్రేక్షకులలో భారీగానే అంచనాలున్నాయి.



# అవతార్ 2 గురించి ఈ విషయాలు మీకు తెలుసా

'నాన్నా! నేను చెప్పేది మీరైనా నమ్మండి..' అవతార్-2 టీజర్‌లో ఒక డైలాగ్ ఇది! ఆ ఐదున్నర అడుగుల చిన్నారి మాట పది అడుగుల ఎత్తున్న వాళ్ల నాన్న నమ్మారో లేదో సినిమా చూస్తే గానీ తెలియదు. కానీ, లేని పండోరా గ్రహాన్ని ఉన్నదని, అక్కడ గ్రహాంతరవాసులు అంతెత్తున ఉంటారని, ప్రకృతి పరిరక్షణ కోసం ప్రళయాన్ని సైతం ఎదుర్కొంటారని మాత్రం మనమంతా నమ్మేశాం. ఏదో గుడ్డిగా కాదు.. హాలీవుడ్ దర్శక దిగ్గజం జేమ్స్ కామెరాన్ వెండితెరపై సృష్టించిన మాయాజాలాన్ని కన్నార్పకుండా చూసి మరీ నమ్మేశాం! ఈ నెల 16న రానున్న అవతార్ ఫ్రాంచైజీలో రెండో చిత్రం 'ద వే ఆఫ్ వాటర్' కోసం ప్రపంచవ్యాప్తంగా అభిమానులు కండ్లలో వత్తులు వేసుకొని ఎదురుచూస్తుండటమే ఇందుకు నిదర్శనం. మనదేశంలో 2009లో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. అవసరమైనప్పుడే ఆ సంగతి గుర్తొస్తుంది! అదే ఏడాది టీ20 వరల్డ్ కప్ జరిగింది. పాకిస్థాన్ పొట్టి ప్రపంచకప్ విజేతగా నిలిచింది. ఆ సంగతి బలవంతంగా గుర్తుచేయాల్సిందే! కానీ, అదే ఏడాది చివర్లో డిసెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా 'అవతార్' చిత్రం విడుదలైంది. రెండో ఆట ముగిసేసరికి సంచలనమైంది. మూడు రోజులు దాటకముందే రికార్డుల మోత మొదలైంది. పదమూడేండ్లు గడుస్తున్నా.. 'అవతార్' విశ్వరూపాన్ని మర్చిపోలేకపోతున్నాం. అంతలా అలరించింది ఈ హాలీవుడ్ సినిమా. పచ్చని పుడమిని కాదని రోదసి దాటి మనిషి సాగిస్తున్న వెతుకులాట ఎందుకు? అవనిలో ఉన్నవన్నీ అందినకాడికి దోచుకున్న మనిషి 22వ శతాబ్దం చివరినాటికి ఇతర గ్రహాలకు చేరుకోవాలని భావిస్తున్నాడు. ఈ పరిశోధనలకు కార్పొరేట్ సంస్థలు కోట్లు కుమ్మరిస్తున్నాయి. పుడమి చుట్టూ తిరిగే చందమామ మొదలుకొని శని గ్రహం చుట్టూ పరిభ్రమిస్తుందని భావించే పండోరా ఉపగ్రహం వరకు అనువైన చోటు కోసం అంతరిక్షం అంతా జల్లెడపడుతున్నాడు. అందుబాటులో ఉన్న భూమిని సర్వనాశనం చేసుకొని అందనంత దూరంలోని తారా తీరాల సంగతి తేల్చుకోవాలని భావిస్తున్నాడు. ఖరీదైన ఖనిజం కోసం, స్వచ్ఛమైన నీటి కోసం, కాలుష్యం అంటని గాలి కోసం.. ఇంకా చెప్పాలంటే విశ్వంలోనూ తన ఆధిపత్యాన్ని నిరూపించుకోవడానికి శతవిధాలా ప్రయత్నిస్తూనే ఉన్నాడు. మానవ సహజమైన ఈ స్వార్థమే 'అవతార్' కథావస్తువు. ఈ పరిశోధనల ఫలితంగానే పండోరా గ్రహానికి చేరుకుంటారు మనుషులు. అక్కడ ఉన్న ప్రకృతి సంపదనంతా తమ పరం చేసుకోవాలని పథకం వేస్తారు. సాంకేతిక పరిజ్ఞానంతో కొందరు మనుషులను పండోరావాసుల రూపురేఖలతో పునఃసృష్టి చేస్తారు. వారి సాయంతో అక్కడి సంపదను కొల్లగొట్టాలని కుట్ర పన్నుతారు. మనుషుల ఎత్తుగడను నావీ ఆదివాసీలు కనిపెట్టడం, పండోరావాసులుగా మారిన మనుషులు జేక్, డాక్టర్ గ్రేస్ సాయంతో వారిని ఎదిరించడం మిగిలిన కథ.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038